RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 210 పేజీలు - 08 శుక్రవారం 26 జూన్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

### రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు

# బీమా భరోసా

### ఒక్క రూపాయి భారం లేకుండా రూ. కోటి 25 లక్షల ఉచిత ప్రమాద బీమా

● అదనంగా పనిచేయండి..ఆదాయం పెంచండి... ● పన్ను కట్టని అక్రమార్కులను కట్టడి చేయాలి ● రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఢిల్లీ వెళ్తున్నా : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ● ఉద్యోగులకు రూ.1.25 కోట్ల ఉచిత ప్రమాదబీమా ● 16 బ్యాంకులతో ప్రభుత్వం ఒప్పందం ● కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, తాత్కాలిక ఉద్యోగులకూ వర్తింపు




**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 25:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు ఒకగంట అదనంగా పనిచేసి ఆదాయాన్ని పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. పన్నులు కట్టకుండా ఉండే అక్రమార్కులను కట్టడి చేస్తే ఆదాయం పెరుగుతుందని చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు బీమా రక్షణ కల్పించేందుకు అవగాహన ఒప్పందం కార్యక్రమాన్ని నిర్వహించారు. 16 బ్యాంకులు ప్రభుత్వ ఉద్యోగులకు ఉచిత ప్రమాదబీమాను కల్పించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం, ఉద్యోగులు ఒక్క రూపాయి చెల్లించకుండా రూ.కోటి ప్రమాద బీమా ఎలా సాధ్యమని అనిపించిందని చెప్పారు. కానీ ప్రమాదవశాత్తు మరణించిన 45 మంది సింగరేణి కార్మికుల కుటుంబాలకు రూ.కోటి బీమా సొమ్మును అందించిన తర్వాత ఇది సాధ్యమని నిరూపితమైందని అన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఈ బీమాను అమలు చేసేందుకు నిర్ణయించామని తెలిపారు. ఈ ప్రమాద బీమా ఉద్యోగుల కుటుంబాలకు ఒక ధైర్యాన్ని, భరోసాను మిగతా2లో...

### జల వివాదాలను

# పరిష్కరించుకుందాం

### -తుంగభద్ర గేట్ల ప్రారంభం చరిత్రలో నిలవాలి

పంచాయితీలు కాదు...పరిష్కారాలు ముఖ్యం

మూడు రాష్ట్రాల పరిధిలో సమస్యలకు పరిష్కారం చూపాలి

కేంద్రమంత్రి పాటిల్ దీనిని అవకాశంగా తీసుకోవాలి

తుంగభద్రలో 15 టిఎంసిలకు 5 టిఎంసిలే అందుతున్నాయి

మునీరాబాద్ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి






**తొలి అక్షరం/బళ్లారి,జూన్ 25:** తుంగభద్ర నది ఒడ్డున.. బళ్లారి వేదికగా జరిగిన ఈ సమావేశం అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదానికి శాశ్వత పరిష్కారం చూపిస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. తుంగభద్ర ప్రాజెక్టుకు ఏర్పాటు చేసిన 33 నూతన గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు.'తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ ముహూర్తం చరిత్రలో నిలిచిపోతుంది. 3 తరాల సమస్యలను 33 గేట్ల పునరుద్ధరణ పరిష్కరించబోతోంది. బళ్లారి, కర్నూలు, అనంతపురం, పాలమూరు సమస్యలు తీరుస్తుంది. తక్కువ మాట్లాడటం. అత్యంత వేగంగా పనిచేయడం సీఆర్ పాటిల్ ప్రత్యేకత. అలాంటి వ్యక్తి.. కేంద్ర జల్‌శక్తిశాఖ మంత్రిగా మిగతా2లో...

## సర్ ప్రక్రియపై రాజకీయాలు తగవు

- ఇది రాజ్యాంగబద్ధ ప్రక్రియ మాత్రమే
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టీకరణ



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 25:** రాజ్యాంగబద్ధమైన సర్ పక్రియను రాజకీయం చేయొద్దని మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. 'సర్ పక్రియ ఒక చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన పక్రియ మాత్రమేనని, మిగతా2లో...

## ఎస్టీ రిజర్వేషన్లు ఇందిరమ్మ పుణ్యం

- అభివృద్ధిని ఓర్వేలకపోతున్న బావాబామ్మర్దులు
- ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్రను ప్రారంభించిన టీపీసీసీ చీఫ్



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 25:** ఇందిరా గాంధీ.. ఎస్టీ రిజర్వేషన్ ఇవ్వకపోయి ఉంటే నేడు లంబాడీ లు, ఎరుకల, యానాదిలు ఈ స్థాయిలో ఉండేవాళ్లు కాదని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. లంబాడీల బాగు కోసం పనిచేసే ప్రభుత్వం తమది అని స్పష్టం మిగతా2లో...

### వెనిజులాలో

# భూ ప్రళయం

వెనిజులాను వణికించిన వరుస భూకంపాలు

39 సెకన్ల వ్యవధిలోనే రెండు భారీ భూప్రకంపనలు

నేలమట్టం అయిన భారీ భవనాలు..ఇళ్లు, భవన సముదాయాలు

ప్రాథమిక సమచారం మేరకు 32 మంది మృతి

దాదాపు శతాబ్దకాలం తరవాత అతిపెద్ద భూకంపంగా నమోదు

అత్యవసర పరిస్థితి ప్రకటించిన అధ్యక్షురాలు రోడ్రిగేజ్



**తొలి అక్షరం/కారకాస్,జూన్ 25:** వెనిజువెలాలో కేవలం నిమిషం తేడాలో రెండుసార్లు భారీ భూకంపం వణికించింది. బుధవారం స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం ఆరు గంటల సమయంలో వెనిజువెలాలో రెండుసార్లు భూమి కంపించింది. తొలుత రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 7.2 కాగా, ఆ తర్వాత 7.5 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదు అయ్యాయి. ఆ భూకంపాల ధాటికి భారీ బిల్డింగ్‌లు నేలమట్టం అయ్యాయి. లా గౌరియా ప్రాంతం తీవ్రంగా ప్రభావానినికి గురైంది. అయితే ఆ భూకంపాల వల్ల 32 మంది మృతిచెందగా, 700 మంది గాయపడినట్లు ఆ దేశ తాత్కాలిక అధ్యక్షురాలు రోడ్రిగేజ్ తెలిపారు. డజన్ల సంఖ్యలో బిల్డింగ్‌లు కూలాయని, వీలైనంత వరకు అందర్నీ రక్షిస్తున్నామని, రెస్క్యూ ఆపరేషన్ చేపట్టామని, లా గౌరియా మిగతా2లో...



### బీసీ గురుకుల విద్యాసంస్థల

# బలోపేతం

ఐఐటీలు, ఎన్ఐటీలలో విద్యార్థులకు ట్యాప్‌టాప్‌లు

విద్యార్థి మరణిస్తే కుటుంబానికి రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా

మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 25:** బీసీ గురుకుల విద్యాసంస్థల బలోపేతం, విద్యార్థుల సంక్షేమం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సమావేశంలో గురుకుల విద్యాసంస్థలకు సంబంధించిన పలు ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల మిగతా2లో...



## గతాన్ని మరచి పోండి.. అలాంటి పొరపాట్లు జరగవు

ఇకముందు మిమ్ములను బాగా చూసుకుంటా...

వచ్చేది కెసిఆర్ ప్రభుత్వమే అంటూ..కార్యకర్తలకు కెటిఆర్ భరోసా

**తొలి అక్షరం/వికారాబాద్,జూన్ 25:** వచ్చే ఐదేళ్లు మన ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్యకర్తల బాగోగులు, ప్రజల సంక్షేమం రెండింటిని బ్యాలెన్స్‌గా నడిపించే బాధ్యత నాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భరోసానిచ్చారు. 2028లో మీ అందరి దయతో కేసీఆర్ ముఖ్యమంత్రి అయితరు.. అయిన తర్వాత నేను బాధ్యత తీసుకుంటా.. అన్నారు. మీకు రావాల్సిన పదవులు.. జరుగాల్సిన లాభం. మీకు కోరుకునే గౌరవం వచ్చే విధంగా చేసే బాధ్యత నాది. గతం మరిచిపోండి.. చిన్నచిన్నపొరపాట్లు జరిగి ఉండొచ్చు. ఇక్కడ ఉద్యమంలో పనిచేసిన బిడ్డలు కూడా ఉన్నారు. వాళ్లకు కూడా అయ్యో మాకు జరుగాల్సిన న్యాయం జరుగలేదనే భావన ఉండొచ్చు. నేను వారందని మిగతా2లో...

## ప్రజాప్రభుత్వంలో రైతుభరోసాకు పెద్దపీట

రెండేళ్లలో లక్ష కోట్లు రైతాంగానికి అందజేశాం

ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. అప్పులు చేసి ఇస్తున్నాం

పదివేల కోట్లు నష్టం వచ్చినా పంటలు కొనుగోలు చేశాం

సిఎం సభావేదికను పరిశీలించిన మంత్రి తుమ్మల



2లో

## పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా ఇళ్లు

● క్యూర్ పరిధిలో పది అంతస్తుల్లో ఇందిరమ్మ ఇండ్లు ● జూన్ 28లోగా లొకేషన్ల ఖరారు ● జూలై మొదటి వారంలో బ్రోచర్ విడుదల ● మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 25:** పేదల సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆ కల నెరవేర్చే క్రమంలో వారి జీవనోపాధికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు అత్యంత సమీపంలోనే క్యూర్ పరిధిలో పది అంతస్తుల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, మిగతా2లో...

# వెనిజులాలో భూ ప్రళయం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో పరిస్థితి భయానకంగా ఉందని అధ్యక్షురాలు రోడ్రిగేజ్ తెలిపారు. దేశ రాజధాని కారకాస్‌కు పశ్చిమ దిశలో 168 కిలోమీటర్ల దూరంలో ఉన్న కరీబియన్ తీరంలోని మోరన్ ప్రాంతంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అమెరికా జియోలాజికల్ సర్వే ప్రకటించింది. సుమారు 22 కిలోమీటర్ల లోతులో భూమి కంపించినట్లు పేర్కొన్నారు. దాదాపు శతాబ్ద కాలం తర్వాత వెనిజువెలాలో భారీ భూకంపం సంభవించింది.మృతుల సంఖ్య లక్ష వరకు చేరుకునే అవకాశాలు ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే పేర్కొన్నది. వెనెజువెలాను బుధవారం నాడు వరుస భూకంపాలు 39 సెకన్ల వ్యవధిలోనే రెండు భారీ భూకంపాలు సంభవించి తీవ్ర విధ్వంసాన్ని సృష్టించాయి. కరేబియన్ తీరంలోని మోరోన్ పట్టణానికి పశ్చిమాన 21 కిలోమీటర్ల దూరంలో 7.2 తీవ్రతతో మొదటి భూకంపం వచ్చింది. అదే పట్టణానికి సుమారు 45 కిలోమీటర్ల దూరంలో క్షణాల వ్యవధిలోనే 7.5 తీవ్రతతో మరో భూకంపం సంభవించింది. ఈ ఘటనలో 10 వేల నుంచి లక్ష మంది వరకూ ప్రాణాలు కోల్పోయి ఉండొచ్చని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే అంచనా వేసింది. అలాగే వేల మంది ప్రజలు గాయపడి ఉండొచ్చని తెలిపింది. భూకంపాలతో అనేక భవనాలు నేలమట్టం కాగా, ప్రజలు భయంతో పరుగులు తీస్తున్న అనేక వీడియోలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి.

మొదటి భూకంపం వచ్చినప్పుడు ఒక్కసారిగా పెద్దపెద్ద భవనాలు కూలిపోవడం ప్రారంభమయ్యాయి. అనేక చిన్నచిన్న ఇళ్లు నేలమట్టం అయ్యాయి. ఏం జరుగుతుందో గ్రహించి, ప్రాణరక్షణ కోసం ప్రజలు పరిగెత్తే లోపే అంతకంటే ఎక్కువ తీవ్రతతో రెండో భూకంపం వచ్చింది. దీంతో భారీ విధ్వంసం జరిగింది. కొన్ని భారీ భవనాలు కూలిపోగా, మరికొన్ని బిల్డింగులు ఊగిపోయాయి. కొన్ని ఇళ్ల పైకప్పులు కూలిపోగా, శిథిలాల కింద అనేక మంది చిక్కుకుపోయారు. దీంతో తమ ప్రాణాలను, కుటుంబ సభ్యులను కాపాడు కునేందుకు స్థానికులు తీవ్ర ప్రయత్నాలు చేశారు.

# రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు బీమా భరోసా

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తుందని చెప్పారు. ఉద్యోగుల భద్రత యజమానిగా ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.తనను కొందరు గుంపుమేస్త్రీ అని అవహేళన చేస్తుంటారని అన్నారు. 'అవును.. నేను... గుంపుమేస్త్రీనే...' అని చెప్పారు. ఉద్యోగుల గుంపంతా తనదేననీ, ఈ గుంపే తన బలం, ప్రతిష్ఠ అని వివరించారు. ఈ గుంపే పేదలకు, ప్రభుత్వానికి మధ్య వారధులని అన్నారు. హోదా, పదవి మారినా తాను ఎప్పటికీ రేవంతన్నగానే ఉంటానని చెప్పారు. పదవులు శాశ్వతం కాదనీ, ఈ అన్నదమ్ముల అనుబంధమే శాశ్వతంగా ఉంటుందని అన్నారు. అందరం కలిసి తెలంగాణను దేశంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుదామని కోరారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కేసీఆర్ పదేండ్లలో రూ.8.11 లక్షల కోట్ల అప్పులు చేసి దివాళా తీయించారని విమర్శించారు. పదేండ్లలో వందేండ్ల విధ్వంసం సృష్టించారని అన్నారు. కాంగ్రెస్ రాకముందు మొదటి తారీఖున జీతాలు ఇచ్చే పరిస్థితి ఉండేదాఅని ప్రశ్నించారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా మొదటి తారీఖున ఉద్యోగులకు జీతాలు అందిస్తున్నామని చెప్పారు. చెప్పిన మాట ప్రకారం విడతల వారీగా రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కు సంబంధించిన నిధులను విడుదల చేస్తున్నామని వివరించారు. ఇంకా సమస్యలుంటే తమ దృష్టికి తేవాలనీ, చర్చించుకుని పరిష్కరించుకుందామని చెప్పారు. సంక్షేమ పథకాల అమల్లో ఉద్యోగుల కృషి ఉందన్నారు.రోజుకు ఒక గంట అదనంగా పనిచేసి రాష్ట్ర ఆదాయం పెంచితే ఉద్యోగుల అవసరాలను తీర్చడానికి వాటిని ఉపయోగిస్తామని వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే అది ఉద్యోగుల చేతుల్లోనే ఉందని చెప్పారు. మూసీ ప్రక్షాళన, మెట్రో రైల్ విస్తరణ వంటి అభివృద్ధి పనులను చేయాలని అడ్డుకుంటామంటే కుదరదని ప్రతిపక్షాలను హెచ్చరించారు. కేసీఆర్ కుటుంబాన్ని చింతమడకకే పరిమితం చేస్తామన్నారు.ఈ ప్రభుత్వానికి ఉద్యోగులే బ్రాండ్ అంబాసిడర్లని కితాబిచ్చారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ వెంకటస్వామి, అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మన్ కుమార్, ప్రభుత్వ సలహాదారుడు హర్కర వేణుగోపాల్, సీఎస్ కే.రామకృష్ణారావు, జీఏడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బీఎమ్‌డీ ఎక్కా, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కార్యదర్శులు సిక్తా పట్నాయక్, గౌరవ్ ఉప్పల్, డీజీపీ సీవీ ఆనంద్‌తో పాటు పలు బ్యాంకులకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.**దేశ చరిత్రలోనే తొలిసారి : భట్టి** ప్రభుత్వ ఉద్యోగులకు తమ 'ప్రజా ప్రభుత్వం' బంపర్ ఆఫర్ ప్రకటించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఒక్క రూపాయి భారం లేకుండా రూ.1.25 కోట్ల ఉచిత ప్రమాద బీమా, విమాన ప్రమాదమైతే రూ.రెండు కోట్ల నుంచి రూ.మూడు కోట్ల వరకు రక్షణ ఉంటుందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకే కాకుండా కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, తాత్కాలిక సిబ్బందికీ ఈ బీమా వర్తిస్తుందని వివరించారు. ఇలాంటి పథకాన్ని దేశచరిత్రలోనే తొలిసారిగా ప్రవేశపెట్టామని చెప్పారు. ఉద్యోగుల కుటుంబాల్లో భద్రత, భరోసా కల్పించేందుకే ఇలాంటి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని అన్నారు. ఈ పథకం కింద 18 నుంచి 60 ఏండ్ల వయస్సు గల ఉద్యోగులకు రూ.10 లక్షల జీవిత బీమా రక్షణ ఉంటుందన్నారు. ప్రమాదవశాత్తూ శాశ్వత సంపూర్ణ వైకల్యం లేదా పాక్షిక వైకల్యం సంభవించినా ఉద్యోగులకు ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. వారికి త్వరలోనే నగదు రహిత వైద్యం అందిస్తామనీ, ఆరోగ్య కార్డులను అందజేస్తామన్నారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీ, 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు ఉద్యోగులు, బ్యాంకర్లు, ప్రభుత్వం సమష్టిగా, చేయి చేయి కలిపి ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.**ప్రభుత్వానికి కృతజ్ఞతలు :** ఉద్యోగ జేఏసీ ఉచిత ప్రమాద బీమాను అమలు చేస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మెన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు కృతజ్ఞతలు చెప్పారు. ఇదే స్ఫూర్తితో ఉద్యోగులకు సంబంధించిన సీపీఎస్ రద్, పీఆర్సీ, డీఏ బకాయిలు, పెండింగ్ బిల్లుల సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు. తెలంగాణను దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలబెట్టేందుకు ఉద్యోగులు పనిచేస్తారని అన్నారు.

# జల వివాదాలను పరిష్కరించుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

ఉండటంతో ఏపీ, తెలంగాణ, కర్ణాటకలో సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతు ందని సంపూర్ణంగా విశ్వసిస్తున్నానని అన్నారు. నీటి సమస్యలు పరిష్కరించకపోవడంతో నీరంతా సముద్రంలో కలుస్తున్నాయి. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్‌లో పాలమూరుకు కేటాయించిన 15 టీఎంసీలలో కేవలం 5 టీఎంసీలు మాత్రమే వాడుకోగలుగు తున్నాం. దాదాపు 10 టీఎంసీల నీరు మా వరకూ రావట్లేదు. రాజోలిబండ సమస్యను సీఆర్ పాటిల్, చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ పనులు చరిత్రలో నిలుస్తాయని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పాలమూరు వలసల గురించి తనకు అవగాహన ఉందని తెలిపారు. మూడు రాష్ట్రాల కరువు జిల్లాలకు ఇది పరిష్కారం చూపబోతోందని పేర్కొన్నారు. గురువారం తుంగభద్ర డ్యాం కొత్త స్పిల్ వే గేట్లు ప్రారంభించాక, కర్ణాటక కొప్పల్ జిల్లా మునీరాబాద్ బహిరంగ సభలో సీఎంలు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు, డీకే శివకుమార్ పాల్గొన్నా రు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. కర్నూలు, అనంతపురం రైతుల సమస్యలు తనకు తెలుసు అని చెప్పుకొచ్చారు. మూడు రాష్ట్రాల మధ్య నీటి సమస్య పరిష్కారానికి అడుగులు పడుతున్నాయని తెలిపారు. నీటి సమస్యలు పరిష్కరించుకోకపోవడంతో నీరు సముద్రం పాలవుతో ందని చెప్పారు. మూడు రాష్ట్రాల మధ్య నీటి చర్చలు ఓ కొలిక్కి వచ్చాయని అన్నారు. తుంగభద్ర నుంచి 10 టీఎంసీల నీరు తమకు రావడం లేదని చెప్పారు. ద రైతులకు న్యాయం జరగాలని తాము ఆశిస్తున్నామని అన్నారు.

# బీసీ గురుకుల విద్యాసంస్థల బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

విద్యాసంస్థల పేరును మార్చేందుకు ఆమోదం తెలిపారు. మహాత్మా జ్యోతిరావు గురుకుల పాఠశాలలు ఇక నుండి తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ మహాత్మా జ్యోతిరావు పూలే విద్యా సంస్థల సొసైటీగా మార్పు చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే ఐఐటీలు, ఎన్ఐటీల వంటి జాతీయ స్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశం పొందిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందించాలని నిర్ణయించారు. ఉన్నత విద్యలో ప్రతిభ కనబరిచే విద్యార్థులను ప్రోత్సహించడమే దీని ఉద్దేశమని మంత్రి తెలిపారు. ఎంజేపీ వ్యవసాయ కళాశాలల్లో ఎంజేపీ విద్యార్థులకే ప్రవేశాలు కల్పించడంతో పాటు విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన పలు సంస్కరణలకు సమావేశం ఆమోదం తెలిపింది. విద్యార్థి మరణించిన సందర్భంలో కుటుంబానికి రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని నిర్ణయించారు. ప్రిన్సిపాల్ నియామకాలలో ప్రస్తుతం అమలులో ఉన్న 70 శాతం ప్రమోషన్లు, 30 శాతం ప్రత్యక్ష నియామకాల విధానాన్ని కొనసాగించాలని సమావేశం నిర్ణయించింది. అలాగే రిటైర్డ్ ప్రిన్సిపాళ్లను అకడమిక్ కన్సల్టెంట్లుగా వినియోగించే అంశంపై కమిటీ ఏర్పాటు చేయనున్నారు. పాఠశాలలు, కళాశాలల బడ్జెట్ పరిమితులకు ఆమోదం తెలిపిన సమావేశం, గురుకుల పాఠశాలలకు డెస్క్‌టాప్ కంప్యూటర్ల కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జూనియర్ కళాశాలలకు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ సరఫరాకు కూడా ఆమోదం లభించింది. రాష్ట్రంలో 12 సైనిక్ స్కూళ్ల ఏర్పాటుపై పూర్తి నివేదిక సమర్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పోటీ పరీక్షల్లో మరిన్ని విజయాలు సాధించేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గురుకుల విద్యాసంస్థలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.పాఠశాలలు, జూనియర్ కళాశా లలు, డిగ్రీ కళాశాలలు, ప్రాంతీయ సమన్వయ కార్యాలయాల వివి ధ విభాగాలకు బడ్జెట్ పరిమితులను బోర్డు ఆమోదించింది. సందర్భంగా మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారు మాట్లాడుతూ, బీసీ విద్యార్థులకు అత్యుత్తమ విద్యా అవకాశాలు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్యా ప్రమాణాల పెంపు, పోటీ పరీక్షల్లో విజయాలు, జాతీయ స్థాయి విద్యాసంస్థల్లో అధిక ప్రవేశాలు సాధించేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు.

# ప్రజాప్రభుత్వంలో రైతుభరోసాకు పెద్దపీట

**తొలి అక్షరం/ఖమ్మం,జూన్ 25:** ప్రజాప్రభుత్వంలో అత్యంత ప్రాధాన్యం కలిగిన కార్యక్రమం రైతు భరోసా అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. జులై నెలలోనే రైతులకు రైతుభరోసా ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. రెండేళ్లలో లక్ష కోట్లు రైతాంగానికి అందజేశామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి పంటను కొనుగోలు చేశామని అన్నారు. ఏడాదికి పది వేల కోట్లు నష్టం వచ్చినప్పటికీ కొనుగోలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని రైతులందరికీ కలిపి రైతు భరోసా కింద రూ.9 వేల కోట్లను ముఖ్యమంత్రి విడుదల చేయనున్నారన్నారు. ఈ సభకు రైతు ఆశీర్వాద సభగా రైతులే నామకరణం చేశారని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్డులో ఈనెల 30న జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభా స్థలాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం కష్టంలో ఉందని, నిధుల కొరత ఉందని అయినా రైతాంగానికి అండగా ఉండాలని అప్పుచేసి మరీ రైతుభరోసా ఇస్తున్నామని చెప్పారు. ఈనెల 28న రైతు ఎగ్జిబిషన్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. 28, 29 రెండు రోజుల పాటు వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు సభా ప్రాంగణంలో అందుబాటులో ఉంటారన్నారు. 30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ జరుగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. భారత దేశంలో అత్యధికంగా పంటలు పండించిన రాష్ట్రం తెలంగాణ అని మంత్రి అన్నారు. వ్యవసాయ రంగంలో పంటమార్పిడి విధానంలో ఆయిల్ ఫాం సాగును ప్రోత్సహిస్తు న్నామన్నారు. భవిష్యత్తులో పది వేల ఎకరాలను రైతులు సాగు చేసే విధంగా సహకారం అందజేస్తు న్నామని చెప్పారు. దేశంలో తెలంగాణలోనే అత్యధిక ఆయిల్ ఫాం సాగు జరుగుతోందన్నారు. పామాయిల్ ఫ్యాక్టరీల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని తెలిపారు. ఏడు రకాల వరి అందుబాటులో ఉందని రైతాంగానికి తుమ్మల తెలియజేశారు. వాతావరణ పరిస్థితులను బట్టి రైతులు పంటల సాగుపై దృష్టి సారించాలన్నారు. బ్లాక్ మార్కెట్‌లో యూరియా ఉంచుతున్నారని... నిల్వ చేసి అధిక ధరలకు అమ్మేందుకు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఎవరూ కూడా భయపడవద్దని.. అందరికీ యూరియా అందిస్తామని స్పష్టం చేశారు. యూరియా కోసం ప్రత్యేక యాప్‌ను తీసుకొచ్చామని.. అందులో అన్ని వివరాలు ఉన్నాయన్నారు. యూరియా కోసం తెచ్చిన యాప్ దేశానికే ఆదర్శమని ప్రధాని మోదీ కూడా ప్రశంసించే పరిస్థితి ఉందన్నారు. రైతాంగం పాడి పంటపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు. అత్యధికంగా పురుగుల మందులు వాడుతున్నారని ఇక్కడి పంటలను విదేశాలు రిజెక్ట్ చేస్తున్నాయన్నారు.

# సర్ ప్రక్రియపై రాజకీయాలు తగవు

(మొదటి పేజీ తరువాయి)

దీనిని ఏ ఒక్కరూ రాజకీయ కోణంలో చూడకూడదన్నారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'సర్ అనేది కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల ప్రకారం దేశవ్యాప్తంగా జరిగే ఒక నిరంతర పక్రియ అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం, అదే సమయంలో నకిలీ లేదా అక్రమ ఓట్లను తొలగించి ఓటర్ల జాబితాను పారదర్శకంగా మార్చడమే దీని ప్రధాన ఉద్దేశమని వివరించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ పర్యవేక్షణలో, క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికీ తిరిగి ఈ సవరణలు చేపడుతున్నారని ఆయన తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ అనేది ప్రజాస్వామ్యంలో చట్టబద్ధమైన పక్రియ అని, దీనిపై కొన్ని రాజకీయ పక్షాలు స్వార్థ ప్రయోజనాల కోసం దుష్ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదని కిషన్‌రెడ్డి హితవు పలికారు. కొన్ని రాజకీయ పార్టీలు ఈ పక్రియపై కావాలనే అపోహలు సృష్టిస్తూ, ప్రజలను, అధికారులను గందరగోళానికి గురిచేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. గతంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇటువంటి సవరణలు జరిగాయని గుర్తుచేసిన కేంద్రమంత్రి, ఇప్పుడు దీనికి రాజకీయ రంగు పులమడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులూ లేని పారదర్శకత కోసం ప్రజలు కూడా ఈ 'ఃూఎఖీ' పక్రియలో భాగస్వాములు కావాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

# ఎస్టీ రిజర్వేషన్లు ఇందిరమ్మ పుణ్యం

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ఇందిరాగాంధీ గుడిసెలు లేని గ్రామాలు కావాలని అనుకున్నారని.. ఆ దిశగానే తాము ముందుకు వెళ్తున్నామని చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్ గిరిజన నేతలు చేపట్టిన ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్రను టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్, హరీశ్‌రావు శకం గతమని.. అధికారం పోయిందన్న అక్కసుతో వారిద్దరూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి.. బావాబామ్మర్దులకు నచ్చడం లేదని మహేష్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు తగ్గకుండా మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. 1 లక్ష 78 వేల కోట్ల రూపాయల విదేశీ పెట్టుబడులు తీసుకొచ్చామని తెలిపారు. ఫ్యూచర్ సిటీని మొదలు పెట్టి 5 లక్షల 78 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని చెప్పారు. బస్సు యాత్ర ముగింపు కార్యక్రమానికి ప్రియాంక గాంధీని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ లంబాడ ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరయ్యారు.

# గతాన్ని మరచి పోండి..అలాంటి పొరపాట్లు జరగవు

(మొదటి పేజీ తరువాయి)

ప్రార్థిస్తున్నానని అన్నారు. చేవెళ్ల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం, ఎస్ఐఆర్ శిక్షణా కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ.. గతంలో లాగా చిన్నచిన్న పొరపాట్లు జరుగకుండా చూసుకుంటమని నేను మీకు మాటిస్తున్నానన్నారు. వాస్తవానికి మొత్తం ప్రభుత్వం మీద దృష్టి పెట్టినం.. పార్టీ మీద ఎక్కువ దృష్టి పెట్టలేదు. కొత్త రాష్ట్రం, కొత్త సంసారం కాబట్టి పునాది గట్టిగా పడాలి అని.. మన రాష్ట్రం నవ్వే వాళ్ళ ముందు జారిపడొద్దని.. మీకు పరిపాలన చేతనైతదా అన్నోళ్లను నోళ్లు మూయించాలే.. మంచిగా నడిపించాలని ఆలోచన చేసాం తప్ప వేరే ఆలోచన చేయలేదని అన్నారు. ఒక సైనికుడు శాంతి సమయంలో ఎంత చెమట చిందిస్తే, యుద్ధంలో అంత తక్కువ రక్తం కారుతుంది. మీ ఈ టైంలో పార్టీని బందబస్తుగా నిర్మాణం చేసుకుంటే రేపు ఎన్నికలు వచ్చినంక ఆగమాగమయ్యే బాధ తప్పుతది.. మీకు ఐడీ కార్డు వస్తది.. ఆ ఐడీ కార్డు రేపు మన ప్రభుత్వం వచ్చినంక జేబులో పెట్టుకొని పోతే ఆ ఆఫీసర్ అయినా పోలీసోడు అయినా కేసీఆర్ మనిషి వచ్చిండు పని చేయాలని మీకు గౌరవమిచ్చి పనిచేసే పరిస్థితి ఉంటది. మంచి ఐడీ కార్డు తయారుచేసి ప్రతీ కార్యకర్తకు ఇస్తం. మిమ్మల్ని రాబోయే 5 సంవత్సరాలు మాత్రం గతంలో జరిగిన పొరపాట్లు మళ్లీ జరుగకుండా ఉద్యమ కారులను కానీ, కార్యకర్తలను కానీ కడుపులో పెట్టుకొని చూసుకునే బాధ్యత తీసుకుంటానన్నారు. ప్రభుత్వం లేదు.. పవర్ లేదు కానీ గర్వంగా ఎక్కడనిపిస్తుందంటే ఎమ్మెల్యే పోయినా.. ఎంపీ పోయినా.. అధికారం పోయినా ఇంతమంది సోదరులు ఇక్కడికొచ్చి మీరు చేస్తున్న ప్రకటన మామూలు ప్రకటన కాదు.. ఇది కాంగ్రెస్, బీజేపీ పార్టీ గుండెల్లో రైళ్లను ఉరికించే గొప్ప దృశ్యం ఇక్కడ కనిపిస్తుందని చేవెళ్ల సమావేశాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మీ అందరికీ తెలుసు మనకు అధికారం పోయి రెండున్నరేళ్లయింది. ఎన్నికల ముందేమో నేను గుంపు మేస్త్రీని. రియల్ ఎస్టేట్ అంటేనే రేవంత్ రెడ్డి.. రేవంత్ రెడ్డి అంటేనే రియల్ ఎస్టేట్ అని ఫోజులు కొట్టిండు. ఇవాళ రియల్ ఎస్టేట్‌ను ఏం చేసిండు మరి.. బొంద పెట్టిండు.. వంద ఫీట్ల అడుగులో పాతిపెట్టే పని చేసిండని మండిపడ్డారు.మన ప్రభుత్వం, పెద్దలు కేసీఆర్ ఉన్నప్పుడు షాబాద్‌లో చందన్ వెల్లిలోకానీ, సీతారాంపూర్‌లో కానీ ఎకరం 30 లక్షలుండేది. కానీ అక్కడ ఇండస్ట్రియల్ పారిశ్రామిక పార్క్ తీసుకొచ్చిన తర్వాత అక్కడ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కంపెనీలు ఒక మెక్రోసాఫ్ట్, అమెజాన్ వెల్స్‌ఫన్ ఇతర కంపెనీలు తీసుకొచ్చిన తర్వాత నేడు ఎకరం 3 కోట్లకు తక్కువ షాబాద్‌లో లేని పరిస్థితి ఉంది. అదే రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత లక్షల మంది రియల్ ఎస్టేట్ మీద ఆధారపడి పనిచేసుకునే తమ్ముళ్లు, చెలెళ్లందరూ ఇవాళ దివాళా తీసే పరిస్థితి వచ్చిందన్నారు. వాస్తవేంటంటే ఎన్నికలకు ముందు ఎకరం కోటి రూపాయలు పలికింది కూడా ఇవాళ కనీసం రూ.50 లక్షలు, రూ.60 లక్షలకు కూడా కొనేందుకు ఎవరూ సిద్దంగా లేరన్నారు. దారుణమైన పరిస్థితి ఉంది. ఎందుకీ పరిస్థితి ఉందనేది మనం ఆలోచన చేసుకోవాల్సి ఉందని కేటీఆర్ గుర్తు చేశారు.

# పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

హౌసింగ్, సమాచార / పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పేదల ఉపాధి, పిల్లల చదువు, కుటుంబ జీవన వ్యవస్థ దెబ్బతినకుండా నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకొని వారు నివశిస్తున్న ప్రాంతాలలోనే వారికి గౌరవప్రదమైన నివాసం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలోని తన కార్యలయంలో క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఆర్‌డీఓ, తహసీల్దార్ కార్యాలయాల శాశ్వత భవనాల నిర్మాణం, భద్రాచలం దేవస్థానం అభివృద్ధి అంశాలపై అధికారులతో మంత్రి సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ ఏడాది క్యూర్ పరిధిలో లక్ష ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామని, ప్రయోగాత్మకంగా తొలి విడతలో ప్రతి నియోజకవర్గానికి 500 చొప్పున ఇళ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. క్యూర్ పరిధిలోని 26 నియోజకవర్గాల్లో ఇప్పటికే దాదాపు 20 వరకు స్థలాలను గుర్తించామని, మిగిలిన ప్రాంతాల గుర్తింపు పక్రియను వేగవంతం చేసి ఈ నెల 28వ తేదీ లోగా అన్ని లొకేషన్లను ఖరారు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రతి స్థలానికి సంబంధించిన ప్రణాళికలు, డిజైన్లు, నిర్మాణ నమూనాలను కూడా జూన్ 28లోగా సిద్ధం చేయాలని, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన విధివిధానాలు, అర్హతలు, దరఖాస్తు పక్రియ వివరాలతో కూడిన బ్రోచర్‌ను జూలై మొదటి వారంలో విడుదల చేస్తామని వెల్లడించారు. క్యూర్ పరిధిలో అత్యంత ముఖ్యమైన్ ప్రాంతాలల్లో కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూముల్లో ఇండ్ల నిర్మాణాలను చేపడుతున్నామని ఈ స్థలాల్లో అన్ డివైడెడ్ షేర్ క్రింద మహిళలకు వాటా కల్పిస్తూ ఆ భాగాన్ని మహిళల రిజిస్ట్రేషన్ చేస్తామని మరోమారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఒకే మోడల్ లో ఆర్.డి.ఓ., తహశీల్దార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు.

ఆయా జిల్లాల కలెక్టర్లతో సమన్వయం చేసుకొని వీలైనంత త్వరితగతిన పనులు ప్రారంభించేలా ప్రణాళికలను సిద్దం చేసుకోవాలని ఆదేశించారు.

అలాగే, ఆర్.డి.ఓ. తహశీల్దార్ కార్యాలయాల భవనాల మరమ్మతులకు సంబంధించి హౌసింగ్ ఏ.ఈ. లు భవనాలను విజిట్ చేసి ప్రతిపధనలు పంపించాలని సూచించారు.

# దళిత వాడల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

### ఇందిరమ్మ ఇళ్ల దళిత లబ్ధిదారులకు అదనంగా 5లక్షల రూపాయలు కేటాయించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిర్పంగి స్వామి






**తొలి అక్షరం/వలిగొండ జూన్ 25:** దళితవాడల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో దళిత లబ్ధిదారులకు అదనంగా 5 లక్షల రూపాయలు కేటాయించాలని వలిగొండ మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిష్కారం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు గురువారం రోజున వలిగొండ మండల కేంద్రంతో పాటు, దాసిరెడ్డిగూడెం లో దళిత వాడల సర్వే -సమస్యలపై పోరుబాట పేరుతో జూన్ 25 నుండి జులై 25 వరకు రాష్ట్ర కమిటీ చేపట్టిన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు దాటిన నేటికీ దళితవాడల పరిస్థితి యదావిధంగా కొనసాగుతుందని ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన దళితుల జీవితాల్లో ఏమాత్రం మార్పులు రావడంలేదన్నారు దళిత వాడల అభివృద్ధి ఇంకా దూరంలోనే ఉన్నాయని వెంటనే ప్రభుత్వం దళితవాడల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల్లో దళితులకు ప్రత్యేక కోటా కింద ప్రస్తుతం ఇస్తున్న 5 లక్షలకుతోడు మరో 5 లక్షల రూపాయలను కేటాయించాలని డిమాండ్ చేశారు దళితులకు వృద్ధాప్య పెన్షన్ 55 సంవత్సరాలకే ఇవ్వాలని, అన్ని దళితవార్డుల్లో ప్రభుత్వం వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు వలిగొండ మండల కేంద్రంలో పోలేపాక లక్ష్మయ్య, ఇంటి పక్కన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మోరి సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని, దాసిరెడ్డిగూడెం గ్రామంలో కమ్యూనిటీ హాల్ ను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు కొండూరు సత్తయ్య, మండల నాయకులు కొమ్ము స్వామి, కందుల బాలయ్య, అండాలు, దళిత కాలనీ ప్రజలు పోలేపాక లక్ష్మయ్య, ఎల్లంకి పాండు, రాపోలు కిష్టయ్య, నరసింహా, ప్రకాష్, నరేష్, యాదమ్మ,తదితరులు పాల్గొన్నారు

# పాపిరెడ్డిగూడలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

### సర్పంచి శశిరేఖ యాదయ్యతో కలిసి పనులు ప్రారంభించిన మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి





**తొలి అక్షరం/కేశంపేట, జూన్ 25:** కేశంపేట మండలంలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శశిరేఖ యాదయ్యతో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం నిధులు కేటాయిస్తూ మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామాల్లో రహదారుల అభివృద్ధి ద్వారా ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విశేష కృషి చేస్తున్నారని, ఆయన సహకారంతో నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రఘు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుండె రాణి, అబ్బి సుందరయ్య, మాజీ సర్పంచ్ శివయ్య, వార్డు సభ్యులు బాలకృష్ణ, రవి, సురేష్, నందు, రామకృష్ణ, శ్రీను, తాండ్ర శ్రవణ్ రెడ్డి, కృష్ణారెడ్డి, శంకర్, సత్యం, యాదయ్య, రఘు, బాలరాజ్, నర్సింలు, రామచంద్రయ్య పాల్గొన్నారు.

# నిజాంపేట్ 28వ వార్డులో చెత్త కష్టాలు... "మా గోడు వినే నాథుడే లేడా?"

### వర్షం వస్తే మురుగునీటిలోనే ప్రజల నిత్యజీవనం

### చెత్త బండి రాకతో పేరుకుపోతున్న వ్యర్థాలు..

### అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జూన్ 25:** నిజాంపేట్ మున్సిపాలిటీ 28వ వార్డులో రేషన్ షాప్ ఎదురుగా ఉన్న గల్లిలో చెత్త, మురుగునీటి సమస్య తీవ్రంగా మారింది. వర్షం కురిసినప్పుడల్లా నీరు నిలిచిపోయి భరించలేని దుర్వాసన వెదజల్లుతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మున్సిపాలిటీ చెత్త సేకరణ వాహనం సమీప వీధులకు ప్రతిరోజూ వస్తున్నప్పటికీ తమ గల్లికి మాత్రం రావడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో చెత్త పేరుకుపోయి దుర్వాసన, దోమల సమస్య మరింత పెరుగుతోందని వాపోతున్నారు. ఈ సందర్భంగా త్రిదండపాణి ప్రవీణ్ మాట్లాడుతూ, "ప్రజల నుంచి పన్నులు వసూలు చేస్తున్న అధికారులు కనీస పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించడంలో విఫలమవుతున్నారు. మా చుట్టుపక్కల వీధులన్నింటికీ చెత్త బండి వస్తోంది కానీ మా గల్లిని మాత్రం పూర్తిగా విస్మరించారు. వర్షం పడితే మురుగునీటితో గల్లి నిండిపోతోంది, దుర్వాసనతో ఇళ్లలో ఉండలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడం బాధాకరం. ఇకనైనా అధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏముల కృష్ణారెడ్డి, ఏనుగుల మాధవి, టేకుల సరూప, ఏనుగుల ఈరమ్మ, నందకిషోర్, విద్యాసాగర్, చైతన్య, హుస్సేన్, వెంకటరెడ్డి, టేకుల రుక్కమ్మ, టేకుల జయమ్మ తదితరులు సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు.

# 50 ఏళ్ల స్నేహబంధానికి నిలువెత్తు నిదర్శనం, స్నేహానికన్న మిన్న లోకాన లేదురా !

**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 25:**

వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని 50 ఏళ్ల స్నేహం కాలం మారినా, జీవితాలు వేర్వేరు దారుల్లో సాగినా.. చిన్ననాటి స్నేహం మాత్రం చెదరదని మరోసారి నిరూపించారు నెక్కొండ ప్రభుత్వ పాఠశాలలో 1967-77 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు. నెక్కొండ మండలం పనికర గ్రామానికి చెందిన తమ సహాధ్యాయి కొత్త మోహన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో, ఆ విషాదాన్ని తమ కుటుంబంలో జరిగిన నష్టంగా భావించిన క్లాస్‌మేట్స్ ఆయన కుటుంబానికి అండగా నిలిచారు. మిత్రబృందం కలిసి రూ.25,000 ఆర్థిక సహాయాన్ని మోహన్ రెడ్డి కుమార్తెలకు అందించి తమ ఆప్యాయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, "అర్ధ శతాబ్దం గడిచినా మా స్నేహం చెక్కుచెదరలేదు. మోహన్ రెడ్డి మా మధ్య లేకపోవడం బాధాకరం. అయితే ఆయన కుటుంబానికి తోడుగా ఉండటం మా బాధ్యత" అని భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడిపూడి నవీన్ రావు, యసం కుమారస్వామి, దొనికెన రాజేందర్ గౌడ్, ఇనుగాల వెంకట్ రెడ్డి, గర్నెపెల్లి ప్రతాప్ రెడ్డి, గర్నెపెల్లి సమ్మిరెడ్డి, బొమ్మ దుర్గస్వామి, శారదా ఫోటో స్టూడియో వ్యవస్థాపకుడు, సీనియర్ ఫోటోగ్రాఫర్‌గా పలు తరాల యువతకు మార్గదర్శిగా నిలిచిన కుమార్ తదితరులు పాల్గొన్నారు. చిన్ననాటి బడి జ్ఞాపకాలు, మిత్రుడి పట్ల ప్రేమ, ఆ కుటుంబం పట్ల బాధ్యత.. ఇవన్నీ కలిసిన ఈ సంఘటన నేటి తరానికి స్నేహబంధం విలువను గుర్తుచేసే ఆదర్శంగా నిలిచింది.



# ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వారి తనయుడు యంగ్ డైనమిక్ యూత్ ఐకాన్

- దొంతి అవియుక్త్ రెడ్డితో జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్
- నెక్కొండ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు







**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 25:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం లోని వెంకటాపురం దగ్గరలో నూతనంగా ఏర్పాటు చేసిన డంబర్ ప్లాంట్ ఓపెన్ కార్యక్రమం లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనయుడు దొంతి అవియుక్త్ రెడ్డి ని కలిసిన జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదటి శ్రీనివాస్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు షైక్ షబ్బీర్, మహ్మద్ అన్వర్, మాజీ విద్యాకమిటి చైర్మన్ గరికపాటి కృష్ణ రావు, చిన్న కొర్పోల్ గ్రామ సర్పంచ్ బానోత్ అనిత-భద్రు నాయక్, మాదటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంఘని సూరయ్య

### - సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 25:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గొట్లకొండ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు గుగులోతు రవి, తల్లి గుగులోతు ఈరమ్మ అనారోగ్యంతో మరణించగా మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చిన నెక్కొండ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య,సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్,మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్,మండల నాయకులు కట్కూరి నరేందర్ రెడ్డి,కారింగుల సురేష్ గౌడ్,మండల బి ఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మాతంగి రాజు,పలుసం నవీన్,ఈదునూరి దిలీప్,ఆకులపెల్లి నరేష్,మాజీ ఉపసర్పంచ్ బానోత్ దేవేందర్,పార్టీ అధ్యక్షులు రమేష్ తదితరులు ఉన్నారు.

# ఆదర్శంగా నిలిచిన బాచుప్పల సర్పంచ్

### - పాఠశాలలో 3 నుండి 18కి పెరిగిన అడ్మిషన్స్





**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 25:** రామన్నపేట మండలం బాచుప్పల ప్రాథమిక పాఠశాలలో 3 ఉన్న అడ్మిషన్స్ గ్రామ సర్పంచ్ చొరవతో 15 కు పెరిగింది. ఆ ఊరి సర్పంచ్ బాచుప్పల మాధవి భూపాల్ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న తన 2 వ తరగతి అమ్మాయి ఉద్విత ను తమ ఊరి ప్రాథమిక పాఠశాలలో చేర్పించడమే కాకుండా పేరెంట్స్ తో కలిసి తమ పాఠశాలను కాపాడుకోవాలనే ఉద్దేశం తో తల్లిదండ్రులందరి చే తీర్మానం చేయించి గ్రామం లోని 15 మంది విద్యార్థులను చేర్పించి అందరికి ఆదర్శంగా నిలిచారు. వార్డు మెంబర్లు, మాజీ వార్డు మెంబర్లు కూడా తమ పిల్లలను చేర్పించారు. ఇప్పుడు బాచుప్పల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 18 కి చేరింది. ఇదే విధంగా ప్రతీ ఊరి ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల లో చేర్పించి ప్రభుత్వ పాఠశాలల ను పరి రక్షించు కోవాలని సర్పంచ్ మాధవీ భూపాల్ కోరారు. ఈ సందర్భంగా తేదీ: 25/6/2026 గురువారం రోజు పాఠశాల లో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది . మరియు విద్యార్థులందరికీ పాఠశాల హెచ్ఎం. ఓర్సు వెంకటయ్య నోటు బుక్స్ ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సందేనబోయిన మహేశ్వరి రవి, ఉపాధ్యాయులు శిరీష,, ఆన్గన్వాడి టీచర్ నాగమణి తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కళ్యాణ చేయూత అందజేస్తున్న గ్రామస్తులు




**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 25:** ఫరూఖ్ నగర్ మండలం, గిరాయ గుట్ట తండా గ్రామ పంచాయతీలో ఈ బుధవారం పాత్లవత్ నీలా రాంజీ గార్ల ద్వితీయ పుత్రిక పాత్లవత్ అఖిల సంతోష్ కుమార్ గారి వివాహానికి సర్పంచ్ ఆర్థిక సహాయ కళ్యాణ చేయూత అనే పథకం ద్వారా రూ.,,5016/- అక్షరాల ఐదువేల పదహారు రూపాయలు విలువ గల చెక్ గ్రామస్తుల చేతుల మీదుగా అందించడం జరిగినది , ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్, ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు రాణి పాండు, రాజు, మౌనిక రమేష్, పవన్ కుమార్, సరిత నరేష్ బాబు, సువర్ణ మురళి, సరిత కిషన్, రిటైర్డ్ టీచర్ దశరథ్ సార్ సీనియర్ నాయకులు, యువకులు, మహిళలు గ్రామ పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# "కర్బలా కన్నీటి చుక్కల్లో మానవత్వం ప్రతిబింబించిన రోజు... మొహరం"



మొహరం అంటే...
డప్పుల శబ్దం కాదు...
చరిత్ర గుండెల్లో ఇంకా మారుమోగుతున్న
ఒక విషాద గీతం...
అది ఒక మతం కథ కాదు...
అన్యాయాన్ని ఎదిరించిన
మనిషి ఆత్మగౌరవ గాథ...
కర్బలా ఎడారిలో
నీరు ఎండిపోయింది...
కానీ ధర్మం మాత్రం ఎండిపోలేదు...
చిన్నారుల పెదవులపై దాహం
నాట్యం చేసినా,
ఇమామ్ హుసైన్ హృదయంలో
నిజం మాత్రం తడబడలేదు...
ఖడ్గాలు శరీరాలను చీల్చాయి...
కానీ వారి సంకల్పాన్ని కాదు...
రక్తపు చుక్కలు నేలపై పడలేదు...
కాలం అనే గ్రంథంలో
శాశ్వత అక్షరాలై నిలిచిపోయాయి...
అందుకే మొహరం వస్తే
కొన్ని కళ్ళు కన్నీరు కారుస్తాయి...
ఎందుకంటే అది ఓటమిని
గుర్తు చేయదు...
త్యాగం ఎంత గొప్పదో గుర్తు చేస్తుంది...
అది శోకం కాదు...
సత్యం కోసం ప్రాణం అర్పించిన
మహా ప్రమాణం...
అది విషాదం కాదు...
మానవత్వం కోసం వెలిగించిన
అమర జ్యోతి...
కర్బలా ఇసుకలో పుట్టిన ఆ సందేశం
ఇప్పటికీ ప్రపంచానికి చెబుతోంది...
"అన్యాయం గెలిచినట్లు కనిపించవచ్చు...
కానీ చరిత్రలో నిలిచేది
త్యాగమే..."
అందుకే మొహరం...
ఒక మతానికి చెందిన రోజు కాదు...
మనిషిలోని మంచితనాన్ని
మేల్కొలిపే మహోన్నత జ్ఞాపకం!

**– రచన తాదూరి సంపత్**
**సీనియర్ రిపోర్టర్**



## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన నెక్కొండ సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్

**- నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరిష్ రెడ్డి**



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 25:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణంలోని శ్రీరామాలయం వీధిలో నైషధం రమాదేవి ల నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవంలో పాల్గొని, కుటుంబ సభ్యులకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన నెక్కొండ సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి . ఈ కార్యక్రమంలో రామాలయం కమిటీ మెంబర్లు కొత్తకొండ గణేష్, కొంగర హైమావతి శ్రీనివాస్, శ్రీ రామాలయం అర్చకులు బి విఎన్ శాస్త్రి , ఇంటి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రపాలనగరం పాల సంఘం చైర్మన్‌గా కంబాలపల్లి శ్రీశైలం యాదవ్ ఎన్నిక






**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 25:** నల్లగొండ -రంగారెడ్డి పాలఉత్పత్తి దారుల సహాయ సహకార సంఘము ఇంద్రపాలనగరం చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ కైవసంనూతన చైర్మన్ గా ఎన్నికైన కంబాలపల్లి శ్రీశైలంయాదవ్‌నూతన డైరెక్టర్లుగా ఎన్నికైన సింగననబోయిన శ్రీను, రాజన్నగారి అలివేలు వారి ఎన్నికకుసహకరించిన ఓటర్ మహాశయులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు నూతనంగా ఎన్నికైన చైర్మన్ డైరెక్టర్ లను సన్మానించి రైతుల అభివృద్ధికి తోడ్పాటు చేయాలని కోరినసర్పంచ్ గర్ధాస్ విక్రమ్‌ఎన్నికకు సహకరించిన డైరెక్టర్ లు గర్ధాస్ దామోదర్, కొలగాని పాండు, సింగణబోయిన అశోక్, పగుడాల రవిశంకర్, గొర్ల సత్యనారాయణ,గర్ధాస్ వెంకటేశం,11వ వార్డ్ మెంబెర్ వరికుప్పల స్వామి,మాజీ ఉపసర్పంచ్ గర్ధాస్ వెంకటేష్,ఎలక్షన్ ఆఫీసర్ తవుటం బిక్షపతికి ,మంటి అంజయ్య కి నూతనంగా ఎన్నికైన చైర్మన్,డైరెక్టర్లు ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు.

# షాద్‌నగర్ మార్కెట్ యార్డులో రూ.3.12 కోట్ల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

### గ్రెయిన్ యార్డులో మూడు కవర్డ్ షెడ్ల నిర్మాణానికి శ్రీకారం

### రైతులకు మెరుగైన సౌకర్యాల కల్పన లక్ష్యంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్







**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 25:** షాద్‌నగర్ పట్టణ పరిధిలోని సోలిపూర్ గ్రామంలోని గ్రెయిన్ మార్కెట్ యార్డులో రూ.3 కోట్ల 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న మూడు కవర్డ్ షెడ్లకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. రైతులు మార్కెట్ యార్డుకు తీసుకువచ్చే వ్యవసాయ ఉత్పత్తులను వర్షం, ఎండల నుండి రక్షించడంతో పాటు నిల్వ సౌకర్యాలు మెరుగుపర్చేందుకు ఈ పనులు ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం, మార్కెట్ యార్డుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రైతులు తమ పంటలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా విక్రయించుకునే విధంగా అన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్, 5వ వార్డు కౌన్సిలర్ శిరీష అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, భరత్ లోహోటీ, నవీన్, రవి నాయక్, బాలశివారెడ్డి, పి. నర్సింలు, వెంకట నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి, కక్కునూరు సందీప్, సురేష్ గౌడ్, కమిషన్ ఏజెంట్లు ప్రకాష్ గుప్తా, వెంకట సాయిశ్వర్ రెడ్డి, పందెం చిన్నారెడ్డి, కొత్రరాజు, మల్లప్ప, పెండ్యాల జగదీశ్వర్, గుడుపల్లి తీనాథ్, పెంటయ్య, వెంకటేష్ గుప్తా, సంజీవయ్య, సందీప్ గుప్తా, నాయకులు బాలరాజ్ గౌడ్, రాయికల్ శ్రీనివాస్, కుమారస్వామి గౌడ్, చంద్రశేఖర్, శేఖర్ రెడ్డి, రమేష్, రఘు నాయక్, ఇబ్రహీం, మహమూద్, భాస్కర్ గౌడ్, దామోదర్ రెడ్డి, కొమ్ము కృష్ణ, శ్రీధర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సురేష్ రెడ్డి, గంగమౌని సత్తయ్య, అన్వర్, తుపాకుల శేఖర్, మహేందర్, సీతారాం, సుదర్శన్, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలి: సిపిఎం





**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 25:** రామన్నపేట మండలం నీర్నేముల గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాజీ ఎంపిపి సిపిఎం మండల కమిటి సభ్యులు నాగటి ఉపేందర్ మాట్లాడుతూ పాఠశాలలో 7 తరగతులు, 60 మంది విద్యార్థులు ఉండగా కేవలం 6గురు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని ఆగస్టు నెలలో మరో ఉపాధ్యాయురాలు పదవీ విరమణ (రిటైర్మెంట్) చేయనున్నారని దాంతో ఉపాధ్యాయుల సంఖ్య 5కి తగ్గుతుందని ఏడు తరగతులకు ఐదుగురు ఉపాధ్యాయులు మాత్రమే ఉంటే బోధన కుంటుపడుతుంది కాబట్టి, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తక్షణమే అదనపు ఉపాధ్యాయులను కేటాయించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం మధ్యాహ్న భోజనానికి విద్యార్థి ఒక్కంటికి కేవలం రూ.18 పైసలు మాత్రమే ఇస్తోందని ఇంత తక్కువ ధరతో విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారాన్ని అందించడం సాధ్యం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్లోని 6 గదుల్లో మొత్తం 12 ఫ్యాన్లు ఉండగా, వాటిలో 8 మాత్రమే పని చేస్తున్నాయి, 4 ఫ్యాన్లు పాడైపోయాయి. వాటి స్థానంలో కొత్త ఫ్యాన్లు అమర్చాలని కోరారు పాఠశాలలోని మంచినీటి ట్యాంకును శుభ్రం చేయడానికి నెలల తరబడి వేచి చూడాల్సి వస్తోందని 31 మంది విద్యార్థినులు ఉండగా కేవలం ఒకే ఒక్క బాత్రూమ్ ఉండటం, ప్రస్తుతం ఉన్న మరుగుదొడ్లు కూడా శిథిలావస్థకు చేరాయి. కాబట్టి బాలికల కోసం అదనంగా నూతన మరుగుదొడ్లను నిర్మించాలని డిమాండ్ చేశారు హాజరైన ప్రముఖులు: ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి నాగటి లక్ష్మణ్, సహాయ కార్యదర్శి ఏశబోయిన రామచంద్రం, మాజీ వార్డు సభ్యులు నేమనంది లింగయ్య, బోయిని వేణు, నాగటి నరేష్, ఆవుల మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ పట్టణంలో ప్రవేట్ పాఠశాల వింత ధోరణి

- మేధా హైస్కూల్లో పిల్లలకు హెచ్చరికలు జారీ చేసిన టీచర్
- బొట్టు పెట్టుకోకూడదు చేతికి దారాలు కట్టుకోకూడదు, మెడలో ఎలాంటి మాల వేసుకోకూడదన్న టీచర్
- విషయం తెలుసుకుని పాఠశాల ముందు ధర్నా నిర్వహించిన హిందూ సంఘాల నాయకులు
- హిందూ మత సంప్రదాయాలను కించపరుస్తున్నారంటూ ఆవేదన
- పాఠశాల యాజమాన్యం దిగివచ్చి క్షమాపణ చెప్పాలన్న హిందూ సంఘం నాయకులు
- మండల విద్యాధికారికి ఫిర్యాదు చేస్తామన్న నాయకులు
- టీచర్ క్షమాపణలు చెప్పడంతో సద్దుమణిగిన వ్యవహారం
- ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూస్తామన్న మేధా హై స్కూల్ పాఠశాల యాజమాన్యం







**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 25:** షాద్ నగర్ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాల మేధా హై స్కూల్ ఓ టీచర్ బొట్టు పెట్టుకుని చేతికి రక్షణ దారాలు కట్టుకునీ మెడలో మాలలు వేసుకొని స్కూల్ కు ఎందుకు వస్తున్నారంటూ పిల్లలను హెచ్చరించిన సంఘటన పట్టణంలో వివాదాస్పదంగా మారింది ఈ విషయం తెలుసుకున్న పలు హిందూ సంఘాల నాయకులు పాఠశాలకు చేరుకొని కాసేపు ధర్నా నిర్వహించారు. స్కూల్ యాజమాన్యం దిగివచ్చి ఈ విషయంపై స్పష్టత ఇవ్వాలని అలాగే ఇలాంటి చర్యలు మళ్లీ ఎప్పుడు పునారవృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలంటూ స్కూల్ ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు. హిందూ మత సాంప్రదాయాలను కించపరుస్తున్నారంటూ మేధా హైస్కూల్లో ఇలాంటివి మళ్లీ మళ్లీ పునరావృతం కాకుండా ఫరూక్ నగర్ మండల విద్యాధికారికి ఫిర్యాదు చేస్తామని పలువురు హిందూ సంఘాల నాయకులు హెచ్చరించారు. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ పాఠశాల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హిందూ సంప్రదాయాలు,ఆచార వ్యవహారాల్లో భాగంగా ఆలయాల్లో పూజల అనంతరం చేతులకు కట్టుకునే రక్షాదారాలు, నల్లదారాలు, ఎర్రదారాలను తొలగించాలని చెప్పడం తమ మనోభావాలను దెబ్బతీసే చర్యగా భావిస్తున్నామని కొందరు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు విద్యార్థుల క్రమశిక్షణ పేరుతో మతపరమైన విశ్వాసాలకు సంబంధించిన అంశాల్లో జోక్యం చేసుకోవడం సరైంది కాదని వారు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనపై హిందూ సంఘాల నాయకులు కూడా తీవ్రంగా స్పందించారు. హిందూ సంప్రదాయాలకు ప్రతీకలుగా భావించే దారాలను నిషేధించడం సమంజసం కాదని పేర్కొన్నారు. విద్యార్థుల మత విశ్వాసాలను గౌరవించాల్సిన బాధ్యత విద్యాసంస్థలపై ఉందని వారు అన్నారు. పాఠశాల యాజమాన్యం వెంటనే తన నిర్ణయాన్ని పునఃసమీక్షించి తల్లిదండ్రులకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఇలాంటి చర్యలు మళ్లీ పునరావృతం అయితే పెద్ద ఎత్తున ఉద్యమం చేయాల్సి వస్తుందని తీవ్రంగా హెచ్చరించారు. ఈ పరిణామాలతో కంగుతున్న పాఠశాల యాజమాన్యం సదరు టీచరు చేత క్షమాపణలు చెప్పించి మళ్లీ ఇలాంటి చర్యలు పునరావృతం కావని దయచేసి ఆందోళనలను విరమించాలని పలువురు హిందూ సంఘం నాయకులకు విన్నవించారు సదరు టీచర్ పాఠశాల యాజమాన్యం దిగివచ్చి క్షమాపలు చెప్పినందున హిందూ సంఘం నాయకులు ఆందోళన విరమించడంతో సమస్య సద్దుమణిగింది.

# ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- తెలంగాణ ఎస్సీ,ఎస్టి వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి మహేష్ పిలుపు



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 25:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి నెల 29న, హైదరాబాద్ ఐ.అండ్.పి.ఆర్ కమిషనర్ కార్యాలయం ముట్టడిని దళిత, గిరిజన జర్నలిస్టులతో పాటు సామాజికవాదులు అధిక సంఖ్యలో పాల్గొని,కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఎస్సి,ఎస్టి వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి మహేష్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో అక్రిడిటేషన్ల విషయంలో దళిత, గిరిజన జర్నలిస్ట్ లపై సామాజిక వివక్షతను చూపడంతో కార్డుల పంపిణిలో తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రిడిటేషన్ కమిటీలలో ఇతర సామాజిక వర్గాల ఆధిపత్యం కొనసాగిస్తూ దళిత, గిరిజన జర్నలిస్టులను పక్కన పెట్టే విధానాన్ని తక్షణమే విరమించాలని, అర్హులైన ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నుండి ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వరకు దళిత, గిరిజన జర్నలిస్ట్ లకు అన్యాయం జరుగుతోందని తెలిపారు. అదేవిదంగా దళిత, గిరిజన జర్నలిస్ట్ లకు అక్రిడిటేషన్ కమిటీలలో స్థానం కలిగించినప్పుడే దళిత, గిరిజన జర్నలిస్ట్ లకు న్యాయం జరుగుతోందని,దళిత,గిరిజన జర్నలిస్ట్ లకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించే సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యత ఇస్తూ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో చదువుకుంటున్న దళిత, గిరిజన జర్నలిస్టుల పిల్లలకు నూరుశాతం రాయితీ ప్రకటించాలని కోరారు. అనంతరం ముట్టడి కార్యక్రమానికి దళిత, గిరిజన జర్నలిస్టులు, దళిత, గిరిజన సంఘాలు, ప్రజాసంఘాలు, సామాజిక న్యాయవాదులు తమమద్దతును ప్రకటించి, పెద్ద ఎత్తున పాల్గొని, కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలని తెలిపారు.

# ఓటు హక్కును కాపాడుకోవాలి


- ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో ప్రజలకు అవగాహన కల్పించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖర్



**తొలి అక్షరం/చౌదరిగూడెం, జూన్ 25:** భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా చౌదరిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖర్ పీర్జాపూర్ గ్రామంలో పర్యటించి ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఓటరు తమ ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఓటరు జాబితాలో తమ పేరు, ఇతర వివరాలు సక్రమంగా నమోదయ్యాయో లేదో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు.ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా అందజేస్తున్న దరఖాస్తు ఫారాలను జాగ్రత్తగా నింపి సంబంధిత బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓ) అందజేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు కావడంతో పాటు, ఎవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఎన్నికల సమయంలో ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరచడానికి ఓటు కీలక సాధనమని, ఓటు హక్కును వినియోగించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయవచ్చని చంద్రశేఖర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఎల్ఓ నర్సింలు, బీఎల్ఏ యాదయ్య, సర్పంచ్ నర్సింలు, సత్యనారాయణ రెడ్డి, గోవర్ధన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎన్. చంద్రశేఖర్ కోరారు.

# మిషన్ భగీరథ నీటికీ కటకట..

- విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి: బిఆర్ఎస్ నాయకుడు రామకృష్ణ




**తొలి అక్షరం/కొందుర్గు, జూన్ 25:** కొందుర్గ్, చౌదరి గూడెం మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో మిషన్ భగీరథ తాగునీటి సరఫరా సక్రమంగా జరగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొందుర్గ్ మాజీ జెడ్పీటీసీ తనయుడు, బిఆర్ఎస్ నాయకుడు రామకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా "చూస్తాం" అనే సమాధానం తప్ప ఎలాంటి చర్యలు కనిపించడం లేదని ఆయన విమర్శించారు.గత 13 రోజులుగా తాగునీటి సమస్య కొనసాగుతున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీంతో గ్రామస్థులు నిత్యావసరాలకు కూడా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మిషన్ భగీరథ అధికారులు వెంటనే స్పందించి నీటి సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొందుర్గ్ మండలం తంగెళ్లపల్లి ఎస్సీ కాలనీలో గత రెండు రోజులుగా రాత్రి వేళల్లో విద్యుత్ సరఫరా సక్రమంగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రామకృష్ణ పేర్కొన్నారు. విద్యుత్ సమస్యపై అధికారులను ప్రశ్నిస్తే "కరెంట్ సమస్య లేదు, లైన్మ్యాన్ సమస్య ఉంది" అని చెబుతున్నారని, కానీ ప్రజలకు మాత్రం ఇబ్బందులు తప్పడం లేదని అన్నారు.విద్యుత్ అంతరాయాల కారణంగా వృద్ధులు, చిన్నారులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తంగెళ్లపల్లి ఎస్సీ కాలనీలో నిరంతర విద్యుత్ సరఫరా కల్పించేందుకు విద్యుత్ శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.కొందుర్గ్, చౌదరిగూడెం మండలాల్లో మిషన్ భగీరథ నీటి సమస్యను, తంగెళ్లపల్లి కాలనీలో విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ను రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో సాధారణ పరిస్థితులు నెలకొనేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# యువత స్వయం ఉపాధి రంగాల్లో ముందుండాలి: ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

**మెడ్ క్యూ ఫార్మా మెడికల్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**జంగిలి ప్రవీణ్ను అభినందించిన పలువురు నాయకులు**





**తొలి అక్షరం/షాద్ నగర్,జూన్ 25:** యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ సమయం వృథా చేయకుండా, యువత స్వయం ఉపాధిని ఎంచుకోవడం ద్వారా సొంత కాళ్లపై నిలబడటమే కాక ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి అని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెడ్ క్యూ ఫార్మాస్ మెడికల్ షాప్ మరియు జనరల్ స్టోర్ ను ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ....గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఔషధాలు, ఆరోగ్య సంబంధిత సేవలు అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని అన్నారు. మెడ్ క్యూ ఫార్మాస్ ప్రారంభం ద్వారా చేగూర్ గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు చేరువ అవుతాయని తెలిపారు. అలాగే మెడికల్ షాప్ ను ఏర్పాటు చేసిన నర్సప్పగూడ గ్రామానికి చెందిన జంగిలి ప్రవీణ్ ను శాలువ తో పలువురు నాయకు అభినందించారు. ఈ క్రమంలో పాల్గొన్న వారిలో మాజీ సింగిల్ విండో చైర్మన్ విట్టల్ శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ వెంకట్ రాజ్ గౌడ్, నందిగామ టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు బంటారం సుదర్శన్ గౌడ్, నర్సప్పగూడ ఉప సర్పంచ్ అప్పల సిద్దయ్య, వార్డు సభ్యుల పబ్బే శేఖర్, గుండాల శ్రీనివాస్, నర్సప్పగూడ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జంగల్ కుమార్, ఎస్ శేఖర్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు టి రవి, వెంకమ్మగూడ బండ మల్లేష్, ఎన్ జంగయ్య, పెట్రోల్ బంక్ రమేష్, గోస్తి రవి,వడ్డె శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించాలి

**మండల కేంద్రంలో బీఎల్వోల ఇంటింటి ఎన్యుమరేషన్ ప్రక్రియను పరిశీలించిన ఎమ్మార్వో**



**తొలి అక్షరం/నర్సింహులపేట జూన్ 25:** ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఓటరు జాబితాను ఎలాంటి పొరపాట్లు లేకుండా అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని నర్సింహులపేట తహసీల్దార్ రమేష్ బాబు అధికారులను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్వోలు) ఓటర్ ల ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని, ఓటరు నమోదు ప్రక్రియను ఆయన స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు మరియు అవగాహన కల్పన తదితర అంశాలపై బీఎల్వోలకు పలు కీలక సూచనలు చేశారు. అనంతరం ఎమ్మార్వో మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులను ఓటర్లుగా నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. జాబితాలో ఒకే ఓటరు పేరు రెండుసార్లు రాకుండా చూసుకోవాలని, మరణించిన వారి వివరాలను, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను నిబంధనల ప్రకారం తొలగించాలని స్పష్టం చేశారు. ఓటరు కార్డులలో తప్పుగా ఉన్న పేర్లు, పుట్టిన తేదీలు, చిరునామాలను పక్కాగా సరిచేయాలన్నారు. ఎక్కడా ఎలాంటి ఆరోపణలకు తావులేకుండా ఓటరు జాబితాను పారదర్శకంగా సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# వంతడుపుల కేజీబీవీ సమస్యల పరిష్కారానికి సర్పంచ్ హామీ

**తాగునీటి పైప్లైన్ మరమ్మతులు, పారిశుద్ధ్య పనులపై స్పందించిన సర్పంచ్ బాలు నాయక్**



**తొలిఅక్షరం/నర్సింహుల పేట జూన్ 25:** నర్సింహులపేట మండలం వంతడుపుల గ్రామపంచాయతీ పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో విద్యార్థినుల సౌకర్యాల మెరుగుదలకు అవసరమైన అన్ని చర్యలు చేపడతామని గ్రామ సర్పంచ్ మాలోత్ బాలు నాయక్ హామీ ఇచ్చారు. గురువారం ప్రధానోపాధ్యాయురాలు (హెచ్ఎం) స్వప్న సర్పంచ్ను మర్యాదపూర్వకంగా కలిసి, పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా హెచ్ఎం స్వప్న మాట్లాడుతూ.. విద్యార్థినులు తాగునీటి కోసం ఉపయోగిస్తున్న మంచినీటి పైప్లైన్ పూర్తిగా దెబ్బతిందని, దానికి తక్షణమే మరమ్మతులు చేపట్టడం అత్యవసరమని సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ప్రస్తుత వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, వసతి గృహం (హాస్టల్) పరిసరాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టి విద్యార్థినులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని కోరారు.వినతిపై సర్పంచ్ మాలోత్ బాలు నాయక్ సానుకూలంగా స్పందిస్తూ.. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ మొదటి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. పాఠశాల యాజమాన్యం సూచించిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, మంచినీటి పైప్లైన్ మరమ్మతులతో పాటు వసతి గృహం పరిసరాల్లో పారిశుద్ధ్య, శానిటైజేషన్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ప్రతినిధులు రాంబాబు, యాకూబ్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్'లో గర్జించిన

# నర్సింహులపేట ఉపసర్పంచులు

- ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద రాష్ట్రస్థాయి మహాధర్నా..
- పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షులు కాస యాకయ్య, మండల అధ్యక్షులు చుక్క వేణు






**తొలి అక్షరం/నర్సింహులపేట జూన్ 25:** ఉపసర్పంచుల హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన "హలో ఉప సర్పంచ్ - చలో హైదరాబాద్" కార్యక్రమం గురువారం రాజధానిలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ ఉద్యమ పిలుపులో భాగంగా మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల ఉపసర్పంచుల బృందం పెద్ద ఎత్తున తరలివెళ్లి ధర్నాలో పాల్గొంది. హైదరాబాద్లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వేదికగా జరిగిన ఈ మహాధర్నాలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వేలాది మంది ఉపసర్పంచులు ఒకేతాటిపైకి వచ్చి నిరసన తెలిపారు.ఈ నిరసన ఉద్దేశించి ఉపసర్పంచుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కాస యాకయ్య, మండల అధ్యక్షులు చుక్క వేణు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపసర్పంచుల అధికారాలను, హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. నిధుల విడుదల, జాయింట్ చెక్ పవర్ అధికారాలు, గౌరవ వేతనాల పెంపు వంటి న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో నర్సింహులపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాకూబ్, ముఖ్య నాయకులు రవి, నవీన్, రమేష్లతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల ఉపసర్పంచులు పాల్గొని తమ గళాన్ని వినిపించారు.

# ప్రజా భూముల పరిరక్షణకు 'వరిపెల్లి అనిల్ కుమార్'
# పోరాటం... కదిలిన అధికార యంత్రాంగం!

**రాజుల కొత్తపల్లి చెరువు ఆక్రమణలపై విచారణకు అడిషనల్ కలెక్టర్ ఆదేశం**


**మహబూబాబాద్ జిల్లా నుంచి రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి యువనేత అనిల్ కుమార్ పిలుపు**

**వెట్ ల్యాండ్ సర్వేలు పారదర్శకంగా జరగాలి.. ప్రజా సంపద రక్షణలో రాజీ లేదు**






**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జూన్ 25:** ఒక చెరువు కేవలం నీటి నిల్వ కాదు... అది ఒక గ్రామానికి జీవనాధారం. ఒక కుంట కేవలం భూమి కాదు... అది రైతు భవిష్యత్తుకు భరోసా. అలాంటి ప్రజా సంపదలు కళ్లముందే ఆక్రమణలకు గురవుతుంటే చూస్తూ మౌనంగా ఉండలేకపోయారు రాష్ట్ర యువ నాయకులు వరిపెల్లి అనిల్ కుమార్. ప్రజల పక్షాన నిలిచి, వారి హక్కుల కోసం ఆయన శంఖారావం పూరించారు.నెల్లికుదురు మండలం రాజుల కొత్తపల్లి చెరువు, శికం భూములు, మరియు విలువైన ప్రభుత్వ భూముల ఆక్రమణల ఉదంతాన్ని ఆయన వెలుగులోకి తెచ్చారు. కేవలం మాట్లాడటం తోనే సరిపెట్టకుండా, బాధ్యతగల నాయకుడిగా సంబంధిత శాఖల అధికారులకు వరుస ఫిర్యాదులు చేస్తూ ఒత్తిడి తెచ్చారు. ప్రజా సమస్యను తన సొంత సమస్యగా భావించి అనిల్ కుమార్ సాగించిన ఈ నిరంతర పోరాటానికి ఇప్పుడు తొలి విజయం దక్కింది. ఈ ఆక్రమణల వ్యవహారంపై ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు, జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంటనే స్పందించారు. క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ జరిపి, తక్షణమే నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిణామంపై అనిల్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ, ఇది ప్రజల సాధించిన ప్రాథమిక విజయమని అభివర్ణించారు."చెరువులు కాపాడితేనే గ్రామాలు బతుకుతాయి... ప్రభుత్వ భూములు రక్షిస్తేనే భవిష్యత్ తరాలకు న్యాయం జరుగుతుంది. చెరువులు, కుంటలు, వాగులు, శికం భూములు క్రమంగా కనుమరుగవుతుండటం ఆందోళనకరం. వీటి రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత."వరిపెల్లి అనిల్ కుమార్ ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న వెట్ ల్యాండ్ సర్వేలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజలకు న్యాయం చేసేలా సాగాలని ఆయన డిమాండ్ చేశారు. ఆక్రమణదారులెంతటి వారైనా వెనకాడకుండా, ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవడంలో అధికారులు పారదర్శకంగా, కఠినంగా వ్యవహరించాలని కోరారు.మహబూబాబాద్ జిల్లాలో అన్యాయానికి వ్యతిరేకంగా మొదలైన ఈ ప్రజా ఉద్యమం ఇక్కడితో ఆగదని, రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తుందని అనిల్ కుమార్ స్పష్టం చేశారు. ప్రకృతి సంపదను, ప్రజల హక్కులను కాపాడేందుకు, రాబోయే తరాల భవిష్యత్తు కోసం తన గళం ఎప్పటికీ వినిపిస్తూనే ఉంటానని, ఈ పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.



Reminder-I

GOVERNMENT OF TELANGANA
IRRIGATION & CAD DEPARTMENT

From:
Sri K.S.S. Chandra Sekhar,M.Tech.,
Chief Engineer (Minor Irrigation),
O/o.Engineer-in Chief (General),
Jalasoudha Building,
Errummanzil, Hyderabad.

To:
The Chief Engineer (I),
Warangal.

Lr.No.ENC(G)/CE(I))/Dy.ENC(G)/DCE(MI)/DEE10/AEE25/Rajulakothapalli Cheruvu, Dt.05.12.2024.

Sir,

Sub:- I&CAD (MK) Department - Petition - Protection of encroachment of Rajulakothapalli Cheruvu, Nellikudur (M), Mahabubabad District - Take necessary action and fiurnish Actin Taken Report -Requested - Reg.

Ref:- 1. Govt. Memo No.7824/MK/A1/2024-1, dt.03.10.2024
2. T.O Lr.No.ENC(G)/CE(I))/Dy.ENC(G)/DCE(MI)/DEE10/AEE25/ Rajulakothapalli Cheruvu, Dt.08.10.2024.
3. Petition received from Sri. Varipelli Anil Kumar, Rajulakothapalli (V), Nellikudur (M), Mahabubabad District, petition, dt. 29.11.2024.

****

It is to inform that, while communicating the reference 1st cited this office has requested to examine the petition and take necessary action in the matter, as per rules in vogue and furnish action taken report to the Petitioner as well as to this office for onward submission to Government vide reference 2nd cited. However, the ATR is still awaiting.

Now, in reference 3rd cited, Sri. Varipelli Anil Kumar has requested this office to Protection of encroachment of Rajulakothapalli Cheruvu, Nellikudur (M), Mahabubabad District (copy enclosed).

Hence, it is once again requested to examine the petition and take necessary action in the matter and furnish ATR for onward submission to Government immediately.

Encl: As above

Yours faithfully,
K.S.S. Chandra Sekhar
Chief Engineer (MI),
O/o Engineer-in-Chief (General),
I & CAD Department, Hyderabad.

For Chief Engineer (MI),
O/o Engineer-in-Chief (General).
6/12/2024

# మీడియా మిత్రుడు సుమన్ తండ్రి మృతికి నివాళి

- **పేరువంచలో కుటుంబ సభ్యులను పరామర్శించిన సర్పంచ్ నిర్మల, మోహన్ రెడ్డి**

**తొలి అక్షరం/కల్లూరు, జూన్ 25:** మండల పరిధిలోని పేరువంచ గ్రామం ఎన్‌టీఆర్ కాలనీలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన తాళ్లూరి సుందర్‌రావుకు గ్రామ పంచాయతీ సర్పంచ్ కీసర నిర్మల, కీసర మోహన్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. గురువారం ఆయన నివాసానికి వెళ్లిన వారు పార్థివ దేహంపై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మృతుడి కుమారుడు, మీడియా మిత్రుడు తాళ్లూరి సుమన్‌ను ఓదార్చి ధైర్యం చెప్పారు. సుందర్‌రావు మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. సుందర్‌రావు గ్రామంలో సౌమ్య స్వభావం కలిగిన వ్యక్తిగా అందరి అభిమానాన్ని సంపాదించుకున్నారని, ఆయన మరణ వార్త గ్రామ ప్రజలను విషాదంలో ముంచిందని తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో వారికి అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు, స్థానికులు పాల్గొని సుందర్‌రావుకు నివాళులర్పించారు.

# అంగరంగ వైభవంగా ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు

**- రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్**

**తొలి అక్షరం/కల్లూరు, జూన్ 25:** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కిష్టయ్య బంజర గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాస సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి అర్హ కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోట్రు అర్జున్‌రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఉస్మాన్, కల్లూరు మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణారెడ్డి, మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు పాల్గొన్నారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు యాసా నాగమణి శ్రీకాంత్, ఉబ్బన రాంబాబు, నోటి కృష్ణారెడ్డి, జంగం నరసింహారావు, బైర్ల కాంతారావు తదితరులు హాజరయ్యారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# షాద్ నగర్‌లో మిస్సింగ్ కేసు మిస్టరీ వీడింది..

**మిస్సింగ్ కేసు నుంచి మర్డర్ మిస్టరీగా మారిన హసన్ ఘటన**

**పొదల్లో యువకుడి మృతదేహం లభ్యం**

**వడ్ల వ్యాపార లావాదేవీల వివాదమే హత్యకు దారితీసింది..?**

**ఇద్దరు స్నేహితులపై అనుమానాలు**

**హసన్ హత్య కేసులో ఇద్దరు స్నేహితుల కోసం ప్రత్యేక బృందాల గాలింపు**

**చివరిసారిగా షేర్ చేసిన లొకేషన్‌లోనే మృతదేహం గుర్తింపు**








**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 25:** నాగర్‌కర్నూల్ జిల్లా మంగనూరు గ్రామానికి చెందిన ఎం.డి. హసన్ (36) అదృశ్యమైన కేసు విషాదాంతమైంది. మూడు రోజులుగా కనిపించకుండా పోయిన హసన్ మృతదేహం గురువారం కాశిరెడ్డిగూడ శివారులోని ట్రూ ల్యాండ్ మార్క్ వెంచర్‌లో పొదల మధ్య లభ్యమైంది.హసన్ కనిపించకుండా పోయినట్లు అతని సోదరుడు ఎం.డి. హాజీ ఈ నెల 23న షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఫిర్యాదు ప్రకారం, జూన్ 22న హసన్ తన స్నేహితులు పనుగంటి అరవింద్, వీరకారి శివాజీలతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లాడు. అదే రోజు సాయంత్రం తన భార్యతో చివరిసారిగా ఫోన్‌లో మాట్లాడి షాద్‌నగర్ టోల్‌గేట్ దాటినట్లు తెలిపాడు. అనంతరం బుర్గుల ప్రాంతంలోని ట్రూ ల్యాండ్ మార్క్ వెంచర్ సమీప లొకేషన్‌ను మొబైల్ ద్వారా షేర్ చేసిన తర్వాత అతని రెండు ఫోన్లు స్విచ్ ఆఫ్ అయ్యాయి.పోలీసులు సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించగా, హసన్ ప్రయాణించిన ఎక్స్‌ఎల్6 కారు (టీఎస్31కే4790) జూన్ 22న సాయంత్రం 7:40 గంటలకు బుర్గుల ప్రాంతంలోని లొకేషన్ వైపు వెళ్లినట్లు, అనంతరం రాత్రి 9:40 గంటలకు అక్కడి నుంచి ప్రధాన రహదారిపైకి వచ్చి జడ్చర్ల వైపు వెళ్లినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం హసన్ బంధువులు, స్థానికులు అతను పంపిన చివరి లొకేషన్ పరిసరాల్లో గాలింపు చేపట్టగా కాశిరెడ్డిగూడ శివారులోని ట్రూ ల్యాండ్ మార్క్ వెంచర్‌లో పొదల మధ్య మృతదేహాన్ని గుర్తించారు. సమాచారం అందుకున్న వెంటనే షాద్‌నగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలు సేకరించారు.మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, వడ్ల వ్యాపార లావాదేవీలకు సంబంధించిన ఆర్థిక వివాదాల నేపథ్యంలో హసన్ స్నేహితులైన అరవింద్, శివాజీలు అతనితో గొడవపడి గుర్తుతెలియని ఆయుధంతో తలకు గాయపరిచి హత్య చేసి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పోలీసులు మిస్సింగ్ కేసును అనుమానాస్పద హత్య కోణంలో విచారిస్తూ సంబంధిత చట్టపరమైన సెక్షన్లు జోడించి దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ కేసులో అనుమానితులుగా భావిస్తున్న అరవింద్, శివాజీలు పరారీలో ఉన్నట్లు సమాచారం. వారిని గుర్తించి పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి.

# పరకాల సబ్ జైలులో ఖైదీలతో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ



**తొలి అక్షరం/పరకాల, జూన్ 25:** మాదకద్రవ్యాల వినియోగ నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు పరకాల సబ్ జైలులో గురువారం ఖైదీలందరితో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్ హాజరై ఖైదీలకు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సబ్ జైలు సూపరింటెండెంట్ ఎన్. ప్రభాకర్ రెడ్డి, జైలు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ క్రాంతి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని, సమాజానికి తీవ్ర హాని కలిగిస్తుందని అన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనం గడపాలని సూచించారు.సూపరింటెండెంట్ ఎన్. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జైలు నుండి విడుదలైన తర్వాత కూడా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని ఖైదీలకు సూచించారు.కార్యక్రమం ముగింపులో ఖైదీలు మాదకద్రవ్యాలను వినియోగించబోమని, ఇతరులను కూడా వాటికి దూరంగా ఉండేలా చైతన్యం కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# రోడ్లు కబ్జా.. అధికారులు మౌనం!




**నేడు మట్టి.. రేపు కబ్జా!!**

**'మాది కాదు.. వాళ్లది కాదు' అంటూ బాధ్యతల బంతాట.**

**ప్రజా ఆస్తులు మింగేస్తున్న ఆక్రమణలు.. చూస్తూ ఊరుకుంటున్న యంత్రాంగం.**

**యాదాద్రి స్థానికం ప్రత్యేక కథనం**






**తొలి అక్షరం/రామన్నపేట: జూన్ 25:** మండలంలోని గ్రామీణ రహదారులు క్రమంగా ఆక్రమణల కోరల్లో చిక్కుకుంటున్నాయి. కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన బీటీ రోడ్లకు ఆనుకుని ఉన్న భూముల యజమానులు మట్టిని పోయడం, కంచెలు ఏర్పాటు చేయడం, సాగుభూములను విస్తరించుకోవడం ద్వారా రహదారి హద్దులను ఆక్రమిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో రోడ్ల వెడల్పు తగ్గిపోగా, భవిష్యత్తులో విస్తరణ పనులకు తీవ్ర ఆటంకాలు ఏర్పడే పరిస్థితి నెలకొంది.రామన్నపేట మండలంలోని నిదానపల్లి గ్రామంలో ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి( చిన్న శ్రీశైలం) ఆలయానికి వెళ్లే రహదారిపై కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. రహదారి అంచుల వరకు పొలం మట్టిని పోయడంతో దారి కుదించుకుపోతోందని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధి జరిగి భక్తుల రాకపోకలు పెరిగితే రోడ్డు విస్తరణకు ఈ ఆక్రమణలే అడ్డంకిగా మారే ప్రమాదం ఉందని చెబుతున్నారు.ఆక్రమణలపై ఫిర్యాదులు వస్తున్నా సంబంధిత శాఖలు స్పందించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పంచాయతీరాజ్ అధికారులు "అవి ఆర్అండ్‌బీ రోడ్లు" అంటుండగా, ఆర్అండ్‌బీ అధికారులు "మా పరిధిలో లేవు" అంటూ బాధ్యత నుంచి తప్పించుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. శాఖల మధ్య బాధ్యతల బంతాట కారణంగా ఆక్రమణదారులకు మరింత ధైర్యం వస్తోందని అంటున్నారు.రోడ్ల పరిరక్షణలో నిర్లక్ష్యం, రహదారుల వెంట నాటిన మొక్కల నరికివేత, భవిష్యత్తు అభివృద్ధి అవకాశాలకు ఏర్పడుతున్న ఆటంకాలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రత్యేక సర్వే నిర్వహించి రహదారి హద్దులను గుర్తించి ఆక్రమణలను తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వీరులకు వందనం .. గుర్తించిన ఎమ్మెల్యేకు అభివందనం

**షాద్ నగర్ తెలంగాణ ఉద్యమకారుల కితాబు**

**అమరు వీరుల స్తూపం ఏర్పాటుపై తొలి, మలి దశ ఉద్యమకారుల ప్రశంసలు**

**తెలంగాణ అమర వీరుల స్థూపాన్ని పరిశీలించిన ఉద్యమకారులు**

**పక్కనే ధ్వంసమైన తెలుగు తల్లి విగ్రహం స్థానంలో "తెలంగాణ తల్లి"ని ఏర్పాటు చేయండి**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు "తొలి మలిదశ " ఉద్యమకారుల వినతి**

**తొలి అక్షరం/షాద్ నగర్,జూన్ 25:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తమ ప్రాణాలర్పించిన వీరులకు వందనం.. అమరుల త్యాగాలను గుర్తించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అభివందనం అంటూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారులు ప్రశంసలు కురిపించారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆర్థిక సహకారం చొరవతో ఏర్పాటు చేస్తున్న తెలంగాణ అమరవీరుల స్తూపాన్ని స్థానిక తెలంగాణ ఉద్యమకారులు సందర్శించారు. స్థూపం నిర్మాణ పనులపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మాణం అవుతున్న అమరుల స్థూపాన్ని తొలిదశ ఉద్యమకారులు నాగిళ్ళ గోపాల్ గుప్తా, యాదవా చారి, అదేవిధంగా మలిదశ ఉద్యమకారులు పి. వెంకట్రాంరెడ్డి, పినపాక ప్రభాకర్, టీజీ శ్రీనివాస్, జర్నలిస్ట్ ఖాజా పాషా కెపి, టీజీ శ్రీనివాస్, కౌన్సిలర్ దిలీప్ కుమార్, బిజెపి నేత వంశీ కృష్ణ, కాంగ్రెస్ నేత జాంగారి రవి, మాదసి కురువ సంఘం అధ్యక్షులు సింధం విటలయ్య, జర్నలిస్ట్ రాఘవేందర్ గౌడ్ తదితరులు ఎమ్మెల్యే శంకర్ సహకారంతో నిర్మిస్తున్న అమరవీరుల స్థూపాన్ని పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు.

**నిజమైన ఉద్యమకారులను గుర్తించండి – నాగిళ్ల గోపాల్ గుప్తా** షాద్ నగర్ లో తెలంగాణ అమరవీరుల స్తూపాన్ని నిర్మిస్తున్న స్థానిక ఎమ్మెల్యే పీర్లపల్లి శంకర్ సేవలు ప్రశంసనీయమని ఎంతో గొప్ప ఆలోచనతో చరిత్ర మరచిపోని గొప్ప పనిని చేపట్టారని తొలి దశ తెలంగాణ ఉద్యమకారులు నాగిళ్ల గోపాల్ గుప్తా కొనియాడారు. ఆనాడు ఉద్యమంలో అనేక వెయ్య ప్రయాసలకు కూర్చిన సంఘటనలను ఆయన కళ్ళకు కట్టినట్లు మీడియాకు వివరించారు. జలు జీవితం అనుభవించిన తీరు ఆర్థిక నష్టం త్రైత అంశాలను ఆయన వివరించారు. ఆనాటి నుండి నేటి వరకు జరిగిన తెలంగాణ ఉద్యమంలో అసలైన వారిని పక్కకు తప్పించి కొందరు తామే అసలైన తెలంగాణ ఉద్యమకారులుగా చలామణి అవుతుండడం బాధాకరమని నాగిళ్ళ గోపాల్ గుప్త ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిజమైన ఉద్యమకారులను గుర్తించి పార్టీలకు రాజకీయాలకు అతీతంగా అందరికీ గుర్తింపు ఇవ్వాలని ఆయన సూచించారు.

**ఎమ్మెల్యే శంకర్ అభినందనీయుడు – యాదవా చారి**తెలంగాణ అమరవీరుల స్తూపాన్ని రాష్ట్రం ఏర్పడిన 12 ఏళ్ల తర్వాత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఆయన ఆలోచనతో ఏర్పాటు చేయడం అభినందనీయమని తొలితరం తెలంగాణ ఉద్యమకారుడు యాదవా చారి ప్రశంసించారు. ఎంతో గొప్ప ఆశయంతో నిర్మించిన అమరవీరుల స్తూపం ఉద్యమకారుల గుండెల్లో పెట్టుకుంటామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆర్థికంగా ముందుకు వచ్చి మంచి ఆలోచనతో స్థూపాన్ని ఏర్పాటు చేస్తుండడం అభినందనీయమని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం నిజమైన ఉద్యమకారులను గుర్తించాలని ఆయన కోరారు.

**కొత్త సంఘాలు పుట్టుకొస్తున్నాయి – ఉద్యమకారుడు పినపాక** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు పింఛన్లు ఇతర సౌకర్యాలు కల్పిస్తామని చెప్పడంతో తెలంగాణ ఉద్యమకారుల పేరిట కొత్త సంఘాలు పుట్టుక రావడం శోచనీయమని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మలిదశ ఉద్యమకారుడు పినపాక ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే శంకర్ ఏర్పాటుచేసిన అమరవీరుల స్తూపాన్ని ఆయన సందర్శించి ఆనందం వ్యక్తం చేశారు. ఎవరి వల్ల కానీ ఒక మంచి పని ఎమ్మెల్యే శంకర్ వల్ల జరిగిందని ఇది ఉద్యమకారులకే గర్వకారణం అని అన్నారు. మంచి చేస్తే మంచి అని చెడు చేస్తే ప్రశ్నించాలని తమ అభిమతం అని ఎమ్మెల్యే చేస్తున్న ఈ పనికి ఉద్యమకారులంతా రుణపడి ఉంటామని అన్నారు. అదే సమయంలో షాద్ నగర్ లో ఉద్యమకారుల విషయంలో ఏం జరుగుతుందో ఎమ్మెల్యే గ్రహించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎవరు పనిచేశారు ఎవరు పనిచేయలేదు ఎవరి ప్రస్థానం ఏమిటో గ్రహించాలని అన్నారు. ఉద్యమాలు ఎవరు చేశారో ఎవరు చేయలేదు అనే సందిగ్ధం కూడా ఇక్కడ ఏర్పడిందని అన్నారు. తెలంగాణ ఉద్యమ రోజుల్లో కోట్లాదిమంది ఉద్యమాలు చేశారని అయితే ఇందులో ముఖ్య భూమిక పోషించిన వారు ఎవరు ఎంతమంది వారి ప్రాముఖ్యత ఏమిటో గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగు తల్లి విగ్రహం స్థానంలో తెలంగాణ తల్లిని ఎమ్మెల్యే ఏర్పాటు చేయాలని వారు కోరారు.

**ఉద్యమకారులే ప్రజాప్రతినిధులు అయినా ఫలితం లేదు – పి వెంకటరాంరెడ్డి** షాద్ నగర్ లో ఉద్యమకారులే ఎమ్మెల్యే అయిన ఇక్కడ స్థానిక ఉద్యమకారులకు ఎలాంటి ఫలితం లేదని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి వెంకట్రాంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మీడియాతో ఆయన



మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల స్తూపాన్ని ఎమ్మెల్యే శంకర్ ఎంతో చొరవతో ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రతి తెలంగాణ ఉద్యమకారుడు దీనికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక ఉద్యమకారులే ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలు అయినప్పటికీ ఉద్యమకారులను పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. షాద్ నగర్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే అయ్యాక మొదట ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాన్ని పునర్నిర్మానం చేపట్టి అందంగా తీర్చిదిద్దారని, ఆ తర్వాత తన సొంత ఖర్చులతోనే మరోసారి ఉద్యమకారుల మనోభావాలను అర్థం చేసుకొని అమరుల స్తూపాన్ని ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని వెంకటరామిరెడ్డి తెలిపారు.

**ఎమ్మెల్యే కృషి అభినందనీయం – ఉద్యమకారుడు కౌన్సిలర్ దిలీప్** ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి అనిర్వచనీయమని తెలంగాణ ఉద్యమకారుల పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధి ఎంతో గొప్పదని తెలంగాణ ఉద్యమకారులు స్థానిక కౌన్సిలర్ కళ్యాణ్ కార్ దిలీప్ స్పష్టం చేశారు. అమరుల స్థూపాన్ని చూసి ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఉద్యమకారులను నిజమైన వారిని గుర్తించి వారికి ప్రభుత్వం తరఫున సహకారం అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై తమకు నమ్మకం ఉందని ఉద్యమకారులకు ఆయన అండగా భరోసాగా ఉంటారన్న ధీమా వ్యక్తం చేశారు. మలిదశ ఉద్యమకారులు తమకు ఉద్యమ బాట చూపిస్తే మలిదశ ఉద్యమకారులు ఎంతో ఆందోళనలు చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని ఇది చరిత్ర ఎన్నటికీ మర్చిపోదని ఆయన కొనియాడారు.

**ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను స్వాగతిస్తున్నాం – టీజీ శ్రీనివాస్** గత రెండు సంవత్సరాలుగా ఉద్యమకారులను గుర్తించే ప్రక్రియను చేపట్టిన ప్రభుత్వ ప్రయత్నాన్ని ఉద్యమకారుడు స్వాగతిస్తున్నారని ఉద్యమ నేత టీజే శ్రీనివాస్ తెలిపారు. షాద్ నగర్ లో తెలంగాణ అమరవీరుల



స్థూపాన్ని ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే శంకర్ ముందుకు రావడం నిజంగా అభినందనీయమని పేర్కొన్నారు.

**నిజమైన ఉద్యమకారులను గుర్తించండి – బిజెపి నేత వంశీకృష్ణ** షాద్ నగర్ లో నిజమైన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి వారికి పూర్తి సహకారం అందించాల్సిన అవసరం ఉందని బిజెపి యువ నాయకుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. రాజకీయాల్లో కతీతంగా ఎమ్మెల్యే శంకర్ అమరవీరుల స్థూపాన్ని నిర్మించి తన ఔన్నత్యాన్ని చాటారని వంశీకృష్ణ అన్నారు. ఉద్యమకారుల తరపున ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా ఎమ్మెల్యే శంకర్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వారు విజ్ఞప్తి చేశారు.

**తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయండి..** అమరుల స్తూపం పక్కనే ధ్వంసమైన తెలుగు తల్లి విగ్రహం స్థానంలో వెంటనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు తొలిదశ మలిదశ ఉద్యమకారులు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమకారుల మనోభావాలను ఎంతో చక్కగా అర్థం చేసుకుని ఆకలింపు చేసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరో అడుగు ముందుకు వేసి పక్కనే ఉన్న ధ్వంసమైన విగ్రహం స్థానంలో వెంటనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక ఉద్యమకారులు భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక పై సమావేశం అయ్యారు. త్వరలోనే అసలైన ఉద్యమకారులతో చర్చించి సరికొత్త నిర్ణయంతో ముందుకు వస్తామని వారు ప్రకటించారు.

# ఇరాన్‌తో ఆయిల్ డీల్‌కు మళ్లీ అవకాశం !




ప్రపంచం బాగుండాలంటే ముందు ట్రంప్ దూకుడుకు అక్కడి పార్లమెంట్ కళ్లెం వేయాలి. ఇరాన్‌పై ఇంకా ఆంక్షలు విధించడం, బెదిరించడం వంటివి చేయకుండా చూసుకోవాలి. ఎందుకంటే ఒక్క ట్రంప్ కారణంగా ప్రపంచం యావత్తూ అతాలకుతలం అయ్యింది. సునీమా వచ్చినంత పనయ్యింది. మళ్లీ కోలుకోవడమెలా అన్న సందిగ్ధంలో ప్రపంచ దేశాలు ఉన్నాయి. అన్ని దేశాల ఆర్థిక స్థితి దిగజారింది. ముఖ్యంగా భారత్ లాంటి అనేక దేశాల్లో ఆర్థిక సంక్షోభం నెలకొంది. ఈ క్రమంలో ఇరాన్‌ను తన మానా తను బతికేలా చూడాలి. ట్రంప్ ఇక తన దేశ పురోగతికి సమయం కేటాయిస్తే చాలు. హర్మూజ్ తెరుచుకోవడం, చమురు ధరలు దిగిరావడం అన్నది ఊరటనిచ్చే అంశం. ముఖ్యంగా భారత్‌కు పెద్ద ఊరట అని చెప్పాలి. అలాగే భారత్ ఎవరి వద్ద చమురు కొనాలో వద్దో అన్నది అమెరికాకు సంబంధించిన వ్యవహారం కాదు. భారత్ ఎవరితో వాణిజ్యం చేయాలో చేస్తుంది. ఎవరితో చమురు డీల్ చేసుకోవాలో చేసుకుంటుంది. అంతేగానీ వేలుపెట్టాలని ఇక ట్రంప్ చేడడం మానుకోవాలి. ట్రంప్ తీరువల్ల అమెరికా ఇప్పటికీ పీకల్లోతు ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయింది. అక్కడా చమురు ధరలు పెరిగాయి. నిరుద్యోగం పెరిగింది. అక్కడున్న వారిని వెళ్లగొట్టే ప్రయత్నంలో తీసుకుంటున్న నిర్ణయాలు ప్రణసంకటంగా మారాయి. ముఖ్యంగా భారతీయ టెక్కీలకు ఇదొక సమస్యగా మారింది. ఇకపోతే చమురు ధరలు దిగిరావడం, మళ్లీ హార్మోజ్ తెరుచుకోవడం తో ఇక స్వేచ్ఛా వాణిజ్యానికి అవకాశం వచ్చింది. దీనిపై అటు ట్రంప్ కానీ, ఇటు ఇరాన్ కానీ పేచీలు లేకుండా చూసుకోవాలి. పశ్చిమాసియాలో యుద్ధం ముగియడంతో పాటు ఇరాన్ చమురుపై అమెరికా ఆంక్షలను సడలించడం వంటి కారణాలతో క్రూడాయిల్ ధరలు దిగొస్తున్నాయి.అటు బంగారం, వెండి ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. ఈ క్రమంలో భారత్–ఇరాన్ మధ్య ఇంధన రంగంలో మళ్లీ కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇరాన్ చమురు మంత్రి మొహ్సెన్ పక్‌నెజాద్ ఈ వారం భారత పెట్రోలియం మరియు సహజ వాయు మంత్రిత్వ శాఖ అధికారులతో సమావేశం కానున్న నేపథ్యంలో, భారత్‌కు ఇరాన్ నుంచి ముడి చమురు సరఫరాల భవిష్యత్తుపై ఆసక్తి నెలకొంది. దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత ఈ ఏడాది ప్రారంభంలో పరిమిత స్థాయిలో ఇరాన్ చమురు దిగుమతులు తిరిగి ప్రారంభమయ్యాయి. అమెరికా ఆంక్షలకు ముందు భారత్‌కు ప్రధాన ముడి చమురు సరఫరాదారుల్లో ఇరాన్ ఒకటి. ముఖ్యంగా తక్కువ ధరలు, అనుకూల క్రెడిట్ సౌకర్యాలు, భారత రిఫైనరీలకు అనువైన నాణ్యత కారణంగా ఇరాన్ చమురుకు మంచి డిమాండ్ ఉండేది. భారత్–ఇరాన్ మధ్య జరగనున్న తాజా చర్చలు ఇంధన రంగంలో కొత్త అవకాశాలకు దారితీయవచ్చని నిపుణులు భావిస్తున్నారు. అయితే పూర్తి స్థాయిలో ఇరాన్ చమురు దిగుమతులు పునరుద్ధరించబడేందుకు ఇంకా సమయం పట్టే అవకాశం ఉందని, భవిష్యత్ కొనుగోళ్లు వాణిజ్య ప్రయోజనాలు, అంతర్జాతీయ రాజకీయ పరిణామాలు మరియు ఆంక్షల పరిస్థితులపై ఆధారపడి ఉంటాయని విశ్లేషకులు చెబుతున్నారు. 2015లో భారత్ సుమారు 11 మిలియన్ మెట్రిక్ టన్నుల ముడి చమురును ఇరాన్ నుంచి దిగుమతి చేసుకుంది. అది దేశ మొత్తం చమురు దిగుమతుల్లో 6 శాతం వాటాను కలిగి ఉంది. 2016లో ఈ దిగుమతులు 14 ఎంఎంటీలకు చేరి వాటా 6.7 శాతానికి పెరిగింది. అయితే, 2017లో ఇరాన్ నుంచి దిగుమతులు భారీగా పెరిగాయి. ఆ ఏడాది భారత్ 27 ఎంఎంటీల చమురును కొనుగోలు చేయగా, దేశ మొత్తం చమురు అవసరాల్లో ఇరాన్ వాటా 12.6 శాతానికి చేరుకుంది. ఇదే గరిష్ట స్థాయి. 2018లో దిగుమతులు 23 ఎంఎంటీలకు తగ్గినా, ఇరాన్ వాటా 10.4 శాతంగా కొనసాగింది. 2019లో 24 ఎంఎంటీల దిగుమతులతో ఇరాన్ వాటా 10.6 శాతంగా నమోదైంది. అయితే 2019 మేలో అమెరికా ఇరాన్‌పై ఆంక్షలను కఠినతరం చేసి, చమురు కొనుగోలు చేసే దేశాలకు ఇచ్చిన మినహాయింపులను రద్దు చేయడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. దీంతో భారత్ ఇరాన్ నుంచి చమురు కొనుగోళ్లను నిలిపి వేయాల్సి వచ్చింది. ఈ ప్రభావం 2020లో స్పష్టంగా కనిపించింది. ఆ ఏడాది భారత్ కేవలం 2 ఎంఎంటీల చమురును మాత్రమే ఇరాన్ నుంచి దిగుమతి చేసుకుంది. దీంతో దేశ మొత్తం చమురు దిగుమతుల్లో ఇరాన్ వాటా 1 శాతం కంటే దిగువకు పడిపోయింది. ఇటీవల నేషనల్ ఇరానియన్ ఆయిల్ కంపెనీ (ఎన్ఐఓసీ) భారత రిఫైనరీలు, వ్యాపార సంస్థలను సంప్రదించి భవిష్యత్ చమురు సరఫరాలపై చర్చలు ప్రారంభించి నట్లు సమాచారం. అయితే భారత ర్గి÷నైరీలు ప్రస్తుతం జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. అమెరికా ఆంక్షలపై స్పష్టత, చెల్లింపు విధానాలు, షిప్పింగ్ మరియు బీమా సౌకర్యాలపై భరోసా లభించిన తర్వాతే పెద్ద ఎత్తున కొనుగోళ్లపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కెప్లర్ డేటా ప్రకారం, జూన్ నెలలో భారత్ రోజుకు సుమారు 73 వేల బ్యారెళ్ల ఇరాన్ ముడి చమురును దిగుమతి చేసుకుంది. ఏప్రిల్‌లో పరిమిత స్థాయిలో పునఃప్రారంభమైన సరఫరాలు క్రమంగా పెరుగుతున్నట్లు ఇది సూచిస్తోంది.

# ఓజి -2 సీక్వెల్‌కు పవన్ రెడీ

## సోషల్ మీడియాలో స్పెషల్ వీడియో విడుదల




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, యంగ్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ' బాక్సాఫీస్ దగ్గర సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'ఓజీ 2' రానున్న విషయం ఇప్పటికే అధికారికంగా ప్రకటించగా, తాజాగా ఆ సినిమా పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం గురువారం ఒక స్పెషల్ వీడియోను సోషల్ మీడియా వేదికగా విడుదల చేసింది. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. 'గంభీర కథ సిద్ధమవుతోంది. తుపాను రావడానికి ముందు నిశ్శబ్దం ఉంటుంది' అనే పవర్‌ఫుల్ క్యాప్షన్‌తో ఈ అప్‌డేట్ ఇచ్చారు. విడుదలైన వీడియోలో డైరెక్టర్ సుజీత్‌తో కలిసి పవన్ కళ్యాణ్ స్క్రిప్ట్ గురించి చర్చిస్తున్న విజువల్స్ ఉన్నాయి. చివర్లో పవన్ కళ్యాణ్ 'నేను రెడీ' అని చెప్పడం నెటిజన్లను, మెగా అభిమానులను విపరీతంగా ఆకర్షిస్తోంది. దీంతో 'ఓజీ 2' షూటింగ్ త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుందని స్పష్టమవుతోంది. మొదటి భాగానికి సంగీత దర్శకుడిగా పని చేసిన థమన్ ఎస్ ఈ సీక్వెల్‌కు కూడా మ్యూజిక్ అందించనున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మిస్తున్న ఈ భారీ చిత్రంపై అంచనాలు ఇప్పటికే పీక్స్‌లో ఉన్నాయి. 'ఓజీ' మొదటి భాగంలో చూపించిన పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్ వరల్డ్‌ను ఈ సీక్వెల్‌లో మరింత పెద్ద స్థాయిలో, కొత్త కోణంలో చూపించనున్నారని టాక్. ప్రస్తుతం రాజకీయాలతో బిజీగా ఉన్న పవన్ కళ్యాణ్, 'ఓజీ 2' కోసం డేట్స్ కేటాయించడంతో అభిమానుల్లో ఫుల్ జోష్ నెలకొంది.



# మామ సినిమాకు అల్లుడు క్లాప్

## బాలకృష్ణ 112వ చిత్రానికి లోకేశ్ కెమెరా ఆన్

రాజధాని అమరావతిలో నందమూరి నటసింహం బాలకృష్ణ 112వ చిత్రం గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. సినిమా ప్రారంభోత్సవ వేడుకలకు మంత్రులు నారా లోకేశ్, కందుల దుర్గేష్ ముఖ్య అతిథులుగా హాజరై.. క్లాప్ కొట్టి, కెమెరా స్విచ్‌ఆన్ చేశారు. ఈ సందర్భంగా హీరో బాలకృష్ణ మాట్లాడుతూ.. సినిమా ఓపెనింగ్ కోసం వచ్చిన మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సినిమా మొదటి షాట్‌ను డైరెక్ట్ చేసిన నందమూరి తేజస్వినికి ధన్యవాదాలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద సినిమాకి క్లాప్ కొట్టి 20 సంవత్సరాలు అయ్యిందన్నారు. ఏపీలో సినీ పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నారని అన్నారు. పర్యాటక రంగం, సినీ పరిశ్రమ రెండూ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని బాలయ్య తెలిపారు. సినీ ఇండస్ట్రీని ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు. సినిమాతో పాటు థియేటర్ ఎకనామిని ప్రోత్సహిస్తామన్నారు. ఎఐ టెక్నాలజీతో సినిమా పరిశ్రమను మరింత ఉన్నతికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సినిమాలు అమరావతి నుంచే ప్రారంభం కావాలని కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. సినీ పరిశ్రమకు సంపూర్ణ సహకారం అందిస్తామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. స్టూడియోలు, రికార్డింగ్ థియేటర్లకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు.

# సందీప్ కిషన్ సూపర్ సుబ్బు

టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ ప్రధాన పాత్రలో నటించిన సరికొత్త వెబ్ సిరీస్ 'సూపర్ సుబ్బు'. నెట్‌ఫ్లిక్స్ సంస్థ అందిస్తున్న మొట్టమొదటి ఒరిజినల్ తెలుగు సిరీస్ ఇదే కావడం విశేషం. తాజాగా ఈ సిరీస్ అఫీషియల్ ట్రైలర్‌ను



నెట్‌ఫ్లిక్స్ ఇండియా విడుదల చేసింది. 'డీజే టిల్లు' ఫేమ్ డైరెక్టర్ మల్లిక్ రామ్ ఈ కామెడీ డ్రామా సిరీస్‌ను తెరకెక్కించారు. బాలీవుడ్ 'లిటిల్ థింగ్స్' ఫేమ్ మిథిలా పాల్కర్ ఈ సిరీస్‌లో హీరోయిన్‌గా నటిస్తోంది. ఒక అమాయక యువకుడు, అత్యంత సంప్రదాయ గ్రామం, అసాధ్యమైన ఓ ఉద్యోగం అనే ఆసక్తికరమైన క్యాప్షన్‌తో ఈ సిరీస్ వస్తోంది. సుబ్రమణ్యం చిలుకూరి రావు అలియాస్ సుబ్బు అనే ఒక అమాయక పల్లెటూరి యువకుడికి ఎవరూ వెళ్లడానికి ఇష్టపడని 'మాకీపూర్' అనే వింత ఊరికి పోస్టింగ్ వస్తుంది. తన తండ్రి కుకటేశ్వరరావు ముందు పరువు నిలబెట్టుకోవాలని ఆ ఊరిలో అడుగుపెట్టిన సుబ్బుకి అక్కడ ఊహించని షాక్ తగులుతుంది. దేశంలోనే అత్యధిక సంతానోత్పత్తి రేటు ఉండి, జనాభా నియంత్రణ లేని ఆ ఊరి జనాలకి మనోడు సెక్స్ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌గా పాఠాలు చెప్పాల్సి వస్తుంది. ఒకవైపు జాబ్ టెన్షన్స్, లవ్ ప్రాబ్లమ్స్, ఇంకోవైపు ఊరి జనాల అపార్థాల మధ్య సుబ్బు పడే ఇబ్బందులు, క్రియేట్ చేసే కామెడీతో ఈ ట్రైలర్ నవ్వులు పూయించింది. మిథిలా పాల్కర్ ఒక క్రేజీ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా, నటి అవ్వాలని కలలుకనే పాత్రలో కనిపించనుంది. వీరితో పాటు కామెడీ కింగ్ బ్రహ్మానందం, వర్సటైల్ యాక్టర్ మురళీ శర్మ, గెటప్ శ్రీను, జీవన్, మానస చౌదరి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక, భరత్ లక్ష్మీపతి ఈ సిరీస్‌ను నిర్మించారు. మల్లిక్ రామ్, రమేష్ ఎలిగేటి, శివాని ధోబాల్ సంయుక్తంగా దీనికి కథను అందించారు. ఈ అవుట్ అండ్ అవుట్ హిలేరియస్ ఎంటర్‌టైనర్ వెబ్ సిరీస్ జులై 2 నుంచి నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ వేదికగా తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో స్ట్రీమింగ్ కానుంది.

# ప్రొడ్యూసర్ కి 15 కండిషన్స్ పెట్టిన యంగ్ బ్యూటీ..

టాలెంటెడ్ యాక్టర్ ప్రియదర్శి హీరోగా, సోషల్ మీడియా ఫోక్ సెన్సేషన్ నాగదుర్గ హీరోయిన్‌గా నటిస్తున్న సరికొత్త చిత్రం గ్రాండ్‌గా లాంచ్ అయింది. ఈ సినిమాకు 'ఇడుపు కాయితం' అనే ఇంట్రెస్టింగ్ టైటిల్‌ను ఫిక్స్ చేశారు. సుకుమార్ రైటింగ్స్, బన్నీ వాస్ వర్క్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీ పూజా కార్యక్రమానికి స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ గెస్ట్‌గా వచ్చి టైటిల్ పోస్టర్‌ను లాంచ్ చేశారు. అయితే, ఈ ఈవెంట్‌లో ప్రొడ్యూసర్ బన్నీ వాస్ తన హీరోయిన్ నాగదుర్గ గురించి చెప్పిన ఒక ఇంట్రెస్టింగ్ మ్యాటర్ ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. సినిమా ఓపెనింగ్స్ వేడుకలో నిర్మాత బన్నీ వాసు మాట్లాడుతూ హీరోయిన్ నాగదుర్గ గురించి ఒక క్రేజీ సీక్రెట్ బయటపెట్టారు. "ఈ సినిమాలో హీరోయిన్‌గా చేయాలని నాగదుర్గను సంప్రదించగానే, ఆమె ఓకే చెప్పడానికి ముందు నాకు ఏకంగా 15 కండిషన్స్ పెట్టింది. ఇక ఆ రూల్స్ అన్నీ విన్నాక నేనేం అప్సెట్ అవ్వలేదు, పైగా చాలా ఆనందించాను. ఒక తెలుగు అమ్మాయి తన కెరీర్ విషయంలో, చేసే క్యారెక్టర్ విషయంలో ఎంత క్లారిటీగా ఉందో చూసి నాకు ముచ్చటేసింది. అప్పుడే నాకు అర్థమైంది.. నేను మాట్లాడుతోంది పక్కా క్లారిటీ ఉన్న ఒక తెలుగు అమ్మాయితో అని" అంటూ బన్నీ వాస్ సర్ప్రైజ్ అయ్యారు. యూట్యూబ్, సోషల్ మీడియాలో తెలంగాణ జానపద పాటలు, ప్రైవేట్ ఆల్బమ్స్ ద్వారా నాగదుర్గకు ఎంత క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. ఆమె చేసిన ప్రతి ఫోక్ సాంగ్ మిలియన్ల కొద్దీ వ్యూస్ రాబట్టి రికార్డులు సృష్టించింది. ఇక డాన్స్‌లో ఇప్పటికే డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్‌ను షేక్ చేసిన నాగదుర్గ, ఇప్పుడు 'ఇడుపు కాయితం' సినిమాతో సిల్వర్ స్క్రీన్ మీద కూడా దూసుకుపోవాలని రెడీ అవుతోంది.





# కలెక్షన్లు రాబడుతున్న మా ఇంటి బంగారం

## ఆరు రోజుల్లో రూ.55.71 కోట్ల గ్రాస్ వసూళ్లు

స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' బాక్సాఫీస్ దగ్గర మంచి ప్రదర్శన కనబరుస్తుంది. విడుదలైన తొలి వారంలోనే ఈ చిత్రం అద్భుతమైన వసూళ్లను నమోదు చేస్తూ సమంత కెరీర్‌లోనే అత్యుత్తమ ఓపెనింగ్స్ సాధించిన సినిమాల్లో ఒకటిగా నిలిచింది. యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్, థ్రిల్లింగ్ అంశాల కలయికతో రూపొందిన ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటూ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, 'మా ఇంటి బంగారం' చిత్రం ప్రపంచవ్యాప్తంగా ఆరు రోజుల్లో రూ. 55.71 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించింది. భారతదేశంలో రూ. 33.20 కోట్ల నెట్ కలెక్షన్లు నమోదు చేయగా, దేశీయ గ్రాస్ వసూళ్లు రూ. 38.36 కోట్లకు చేరుకున్నాయి. విడుదలైన ఆరో రోజున కూడా సినిమా మంచి వసూళ్లు సాధించడంతో బాక్సాఫీస్ వద్ద ఈ చిత్ర జోరు కొనసాగుతోంది. విదేశీ మార్కెట్లలో కూడా ఈ సినిమాకు మంచి ఆదరణ లభిస్తోంది. ఇప్పటివరకు ఓవర్సీస్‌లో ఈ చిత్రం రూ. 17.35 కోట్ల గ్రాస్ కలెక్షన్లు నమోదు చేసినట్లు ట్రేడ్ రిపోర్టులు సూచిస్తున్నాయి. ఆరో రోజున ఒక్క రోజులోనే విదేశీ మార్కెట్ల నుంచి రూ.కోటికి పైగా వసూళ్లు రావడం విశేషం. ముఖ్యంగా అమెరికా, ఆస్ట్రేలియా, యూకే మార్కెట్లలో సినిమాకు మంచి స్పందన లభిస్తున్నట్లు తెలుస్తోంది. చాలా కాలం తర్వాత సమంత ప్రధాన పాత్రలో వచ్చిన ఈ సినిమా యాక్షన్, ఫ్యామిలీ, థ్రిల్లర్ అంశాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. సినిమాలో దిగంత్, గుల్షన్ దేవయ్య, గౌతమి, శ్రీముఖి, శ్రీలక్ష్మి, శ్రీనివాస్ గవిరెడ్డి, మంజుషా తదితరులు కీలక పాత్రల్లో నటించారు.





# వెండితెరపైకి వస్తోన్న మిర్జాపూర్

అత్యంత ప్రజాదరణ పొందిన క్రైమ్ డ్రామా వెబ్ సిరీస్ 'మిర్జాపూర్' ఇప్పుడు వెండితెరపై అలరించడానికి సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో మూడు సీజన్ల పాటు ఓటీటీ ప్రేక్షకులను అలరించిన ఈ సిరీస్, ఇప్పుడు 'మిర్జాపూర్: ది మూవీ' పేరుతో భారీ ఫీచర్ ఫిల్మ్‌గా రాబోతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సినిమాకు సంబంధించిన అధికారిక టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్‌లో పంకజ్ త్రిపాఠి కాలీన్ భయ్యాగా, అలీ ఫజల్ గుడ్డూ భయ్యాగా, దివ్యేందు మున్నా భయ్యాగా తమ ఐకానిక్ పాత్రల్లో మళ్లీ కనిపించి అభిమానులను అలరించారు. మరోవైపు ఈ చిత్రంలో రవి కిషన్, పంచాయత్ ఫేమ్ జితేంద్ర కుమార్ కీలక పాత్రల్లో ఎంట్రీ ఇస్తూ మరింత ఆసక్తిని పెంచుతున్నారు. రెండు నిమిషాల కంటే ఎక్కువ నిడివి ఉన్న ఈ టీజర్ పాత జ్ఞాపకాలను గుర్తు చేస్తూ, మరింత భారీ యాక్షన్ మరియు పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో సాగింది. ఈ సారి కేవలం మిర్జాపూర్ గద్దె కోసమే కాకుండా అధికారం కోసం కూడా యుద్ధం జరగబోతోందని టీజర్‌తో స్పష్టమవుతుంది. ఈ చిత్రం సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. కేవలం హిందీలోనే కాకుండా ఇతర భాషలో కూడా థియేటర్లలో విడుదలరాబోతున్నట్లు తెలుస్తుంది.

# నా బాడీ నాష్టం అంటే..వాడి కళ్లు వాడి ఇష్టం

## స్త్రీల వేషధారణపై పరిమితులు ఉండాలన్న సునీత



ప్రముఖ ప్లేబ్యాక్ సింగర్ సునీత ఇటీవల ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మహిళల వస్త్రధారణ, సినిమా సామాజిక బాధ్యత, మరియు సమాజంలో స్వేచ్ఛ అనే అంశాలపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చకు దారితీశాయి. సమాజంలో జరిగే విషయాలనే సినిమాలో చూపిస్తున్నామని మేకర్స్ చెప్పే సమాధానాన్ని సునీత తప్పుబట్టారు. కమర్షియల్ సినిమా అయినా, ఎలాంటి సినిమా అయినా సమాజం పట్ల కొంత బాధ్యత కలిగి ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు. అయితే సమాజంలో సినిమాని తిడితే, సినిమాలో సమాజాన్ని తిడుతున్నారు, సమాజం అలా ఉంది కాబట్టే తాము ఇలా సినిమా తీశామని మేకర్స్ చెబుతున్నారని సునీత పేర్కొన్నారు. ఇక ఇటీవల కాలంలో బాగా వినిపిస్తున్న మై బాడీ మై రైట్ అనే స్లోగన్‌పై సునీత ప్రాక్టికల్ కోణంలో మాట్లాడారు. అమ్మాయిలు నా బాడీ నా ఇష్టం అని తమకు నచ్చిన బట్టలు వేసుకున్నప్పుడు, అవతలి వ్యక్తి చూసే చూపును కూడా వాడి కళ్ళు వాడి ఇష్టం అనాల్సి వస్తుందని, ఇందులో ఎవరినీ తప్పు పట్టలేమని అన్నారు. ఎవరి ఇష్టం వారిదని ఆమె స్పష్టం చేశారు. అయితే బట్టల పరిధిని పెంచుకోవడాన్ని లేదా తగ్గించుకోవడాన్ని తన దృష్టిలో అసలైన స్వేచ్ఛ అనరని సునీత తెలిపారు. చుట్టూ ఉన్న పరిసరాలు ఎంతవరకు సురక్షితంగా ఉన్నాయో చూసుకోవడం కూడా ముఖ్యమని పేర్కొన్నారు. కేవలం బట్టలు లేదా సిగరెట్లు తాగడం ఈక్వాలిటీ కాదని, సమాజంలో లేదా ఒక ఇంట్లో ఒక మహిళ తన అభిప్రాయాన్ని చెప్తే, దానికి పురుషులు ఎంతవరకు విలువ ఇస్తున్నారు అనే దానిపై పోరాడాలని సునీత అభిప్రాయపడ్డారు. పెద్ది సినిమాలో జాన్వీ కపూర్ పాత్ర చిత్రీకరణపై కూడా సునీత పరోక్షంగా ప్రస్తావిస్తూ ఎవరి ఒపీనియన్ వాళ్లది. ఎస్ చెప్పాలన్నా, నో చెప్పాలన్నా మన ఇష్టమే. కేవలం సినిమా ఇండస్ట్రీలోనే కాదు, నేను జనరల్ గా సొసైటీలో ఉన్న అమ్మాయిల గురించి కూడా మాట్లాడుతున్నాను. ఇక్కడ ఒక గీత గీయాలంటే, ఫుల్ స్టాప్ పెట్టాలంటే బలవంతం ఏమీ లేదు అని సునీత తెలిపారు.

-------------